జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :317 పేజీలు 8 వెల : 5 మంగళవారం 22 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్



క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల

అమరావతి: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ–అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు– జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు– జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు–బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు–, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు– చేయాలని ప్రణాళిక చేశారు.

గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు– సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు– డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారిచూపే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నూతన విధానం రూపొందించాలని సూచించారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల దిగుమతులు తగ్గించడం, ఉత్పత్తి పెంచడం, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానం ఉండాలని స్పష్టం చేశారు.**



## ఆధారాలతోనే ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్

**జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు**

**లక్ష సిసి కెమరాలు ఏర్పాటు చేసే యోచన**

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

శ్రీసత్యసాయి: అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిధున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటున్నట్లు– వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగు తూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు.


2లో..

## అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం

**ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది**

**ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు**


2లో..

## ఏపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణ శాఖ**

**వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు**

## లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

**కల్లు కాంపౌండ్‌లను ఎత్తేసే కుట్ర**

**కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్**

**మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్**



2లో..


2లో..

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

**తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయి**

**విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**బ్యాంకింగ్ రంగ షేర్లకు కలిసొచ్చిన కాలం**



2లో..

## అత్యాధునికంగా ఖమ్మం మార్కెట్ అభివృద్ధి

**పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం: రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెటింగ్‌గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. మార్కెట్ చుట్టూ 6 గేట్లు ఏర్పాటు– చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో అన్ని వసతులూ ఏర్పాటు– చేస్తున్నామని, సంక్రాంతి నాటికి మార్కెట్ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు.


2లో..

## హెచ్‌సిఏ అక్రమాల్లో కెటిఆర్, కవిత

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి**

అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే**

**మీడియాతో మాజీమంత్రి హరీష్ రావు**



సిద్దిపేట: స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు. రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం



విశాఖపట్నం :తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ-డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చిరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: నష్టాలను వీడి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది.

# నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక




నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను

అందరూ

గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట పక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

హైదరాబాద్: కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు- కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్నీ ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరిటకట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు



35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటు-న్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు- ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు-ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు- నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నట్లు- తెలిపారు. బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల రేవంత్ రెడ్డి. ఎప్పుడూ సానుకూలంగా లేరన్నారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్లు తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఎన్నికలు ఆగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని భిక్షమయ్య గౌడ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. శ్రీకాంత్‌పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. కల్లు అనేది ప్రకృతి పానీయమని,

అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరిం చారు. కల్లు మండువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తా మన్నారు. కల్లుగీత కార్మికులకు 25 శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, గీత కార్మికుల ఉసురు ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందన్నారు. నీరా కేఫ్‌ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు- రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## హెచ్‌సిఎ అక్రమాల్లో కెటిఆర్, కవిత

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీ-ఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీ-ఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు- వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

## చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

నల్లగొండ: రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు.

# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే

జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## రక్తదానం చేయండి ..ప్రాణదాతలు కండి...

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి తద్వారా ప్రాణదాతలు కావాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మైదుకూరు తహసీల్దార్ నరేంద్ర లు ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. సోమవారం మైదుకూరు పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, మైదుకూరు తహసీల్దార్ నరేంద్రలు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రమోహన్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సందర్భంగా బద్వేల్ మైదుకూరు ఆర్డీవో చంద్రమోహన్ మైదుకూరు తహసిల్దార్ నరేంద్రలు మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందన్నారు. రక్తదానం పట్ల అపోహాలు పోగొట్టుకొని యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన సభ్యులందరికీ ఆర్డీవో, తాసిల్దారులు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ సందర్భంగా సంతోష్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యం ను అభినందించారు..

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు ,కౌన్సిలర్ కుర్ర రాధాకృష్ణ ,జెబివి ఎస్ వ్యవస్థాపకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ నోటు తయారీకి ఎంత ఖర్చో తెలుసా?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం



కరెన్సీ అనేది రాక ముందు వస్తు మార్పిడి పద్ధతి అమలులో ఉండేదనే సంగతి తెలిసిందే. అంటే ఒక వస్తువుకి బదులు మరొక వస్తువును ప్రత్యక్షంగా మార్పిడి చేసుకునే పద్ధతి అన్నమాట.

దీన్నే వస్తు వినిమయ పద్ధతి అని కూడా అంటారు. అనంతరం కాలంలో ద్రవ్య వినిమయం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో క్రీ.శ. 9వ శతాబ్దంలో తొలిసారిగా ద్రవ్య వినియోగం అమల్లోకి వచ్చిందని చెబుతారు.

ఈ క్రమంలో భారత్ లో కాగితపు ద్రవ్యాన్ని వాడటం 19వ శతాబ్దంలో మొదలైంది. ఇందులో భాగంగా. 1935 ఏప్రిల్ 1న ఏర్పడిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ, 1938 నుంచి కరెన్సీ నోట్లను జారీ చేస్తోంది. నాడు ఒక రూపాయి నోటు నుంచి రూ.2000 ఇప్పుడు రద్దయ్యింది, నోటును భారత్ తయారు చేసింది. ఈ నేపథ్యంలో ఏ నోటు ప్రింట్ చేయడానికి ఎంత ఖర్చవుతుందో చూద్దామ్:

రూ.500 నోటు ముద్రణ ఖర్చు రూ.2.94రూ.200 నోటు ముద్రణ ఖర్చు రూ.2.93రూ.100 నోటు ముద్రణ ఖర్చు రూ.1.77రూ.50 నోటు ముద్రణ ఖర్చు రూ.1.13రూ.20 నోటు ముద్రణ ఖర్చు రూ.0.95రూ.10 నోటు ముద్రణ ఖర్చు రూ.0.96రూ.2000 నోటు ముద్రణ ఖర్చు రూ.3.54 రద్దు చేయబడింది?ఈ క్రమంలో రూ.500 నోటుపై ఢిల్లీలో 17వ శతాబ్దంలో నిర్మించిన ఎర్రకోట చిత్రాన్ని ముద్రించగా.. రూ.200 నోటుపై మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని 2వ శతాబ్దపు నిర్మాణం సాంచి బౌద్ధ స్థూపం, చిత్రాన్ని ముద్రించారు. ఇదే క్రమంలో రూ.100 నోటుపై గుజరాత్ లోని పఠాన్ లో ఉన్న రాణీకి వావ్, చిత్రం ఉంటుంది. దీనిని 11వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.రూ.50 నోటుపై కర్ణాటక రాష్ట్రం హంపిలో 15వ శతాబ్దంలో నిర్మించిన రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.20 నోటుపై ఔరంగాబాద్ లోని ఎల్లోరా గుహల చిత్రాన్ని ముద్రించారు. ఇక రూ.10 నోటుపై ఒడిశా రాష్ట్రంలోని 13వ శతాబ్దంలో నిర్మించిన కోణార్క్ సూర్య దేవాలయ రథ చక్రం చిత్రాన్ని ముద్రించారు.

## సంఘీయులకు నామినేట్ పదవుల్లో అవకాశం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



బలిజ సంఘీయులకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కర్నూలు జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్ర బాబు గారు, రాయల్స్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(%=ూూూ%) అధ్యక్షుడు చింతలపల్లి రామకృష్ణ గారు, జనరల్ సెక్రెటరీ కోనేటి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో బలిజ సంగీయుల ఆత్మీయ సమావేశం కర్నూలు డివిఆర్ హెూటల్ లో నిర్వహించారు. బలిజ సంగీయులు మాట్లాడుతూ ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టనున్న మైలేరి మల్లయ్య గారి సతీమణి మైలేరి సురేఖ గారిని, ఉలిందకొండ సింగిల్ విండో నూతన చైర్మన్గా యుద్ధం రమణ గారినీ సన్మానించుకున్నారు. వీరి ఏంపీకకు సహకరించిన ఆళ్లగడ్డ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే భూమా అఖిల గారికి, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి గారికి బలిజ సంగియుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు గారు, జవాజి రేఖ, పసుపుల పవన్ కుమార్, కొణిదెల శ్రీనివాస్, పూజల రాము, కొండా విజయ్, శ్రీనివాసరావు, దంచల రమణ , దంతేల రమణ, యుద్ధం శ్రీకాంత్ ,తులువ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి కడప



జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో కల్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆప్తాలమిక్ (కంటి డాక్టర్ )ఆఫీసర్ కె.జె రఘు రామిరెడ్డి 333 మందికి సోమవారం కంటి పరీక్షలు చేశారు అందులో. 5 మందికి దృష్టిదోషం ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , వీరి అందరికి ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఉచితముగా ప్రభుత్వం ద్వారా కంటి అద్దాలు ఇస్తామని తెలిపారు .గ్రామీణ ప్రాంతాల్లో 3% ,పట్టణ ప్రాంతాల్లో 8 నుండి 10 శాతం స్కూల్ పిల్లల లో దృష్టి లోపం ఉంటుందని తెలుపుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటు ఎప్పటి కప్పుడు కంటి పరీక్షలు చేసుకుంటూ కళ్ల ను సంరక్షించు కోవాలని పిల్లలు అందరికి అవగాహన కల్పించారు, అలాగే ఈ నెల నుండి కళ్ల కు ఇన్ఫెక్షన్ లు వచ్చే అవకాశం ఉంది కావున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి డా సుమన్ స్కూల్ హెడ్ మాస్టర్, %జవశ్రీఖఅస్త్రఅ% రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి రాజ శేఖర్, ఆరోగ్య కార్యకర్తలు శోభారాణి, ఇందిరమ్మ, ఆశా రాణి పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంలిఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి

### పూలచింత గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.

నందవరం:(ఉదయం న్యూస్):



ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపి బండే గురువు స్వామి తెలియజేశారు. సోమవారంరోజున ఎమ్మిగనూరు శాసనసభ్యులు నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పూల చింత గ్రామం మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బండి గురువు స్వామి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూల చింత విచ్చేసిన గ్రామానికి ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందజేసిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల గురించి,తల్లికి వందనం పథకం గురించి, త్వరలో అందజేసే అన్నదాత సుఖీభవ పథకం గురించి,ప్రభుత్వం అందజేస్తున్న దీపం పథకం గురించి మరియు త్వరలో మహిళలకు కొరకు ప్రవేశపెట్టనున్న ఉచిత బస్సు ప్రయాణం సేవల గురించి వారు ప్రజలకు వివరించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంతో, జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వారు తెలియజేశారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీల ద్వారా యువతకు మంచి ఉద్యోగాలు లభిస్తాయని వారు ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం వలన ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో , మండల కన్వీనర్ కాసిం వలి ధర్మపురం గోపాల్, షరీఫ్ ,బంగారి, బజారి, తదితర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు గ్రామ



## శ్రీకాళహస్తిలో ఆడికృత్తిక సందడి

### భక్తిశ్రద్ధలతో కావడి సమర్పించుకుంటున్న బాలుడు

ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 21

హరో.. హర నామస్మరణలతో శ్రీకాళహస్తి మార్మోగింది. ఆడికృత్తిక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం విజ్ఞానగిరిపై కొలువుదీరిన స్కంధుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తజన ప్రవాహంతో ఇక్కడి క్షేత్రంలో సందడి వాతావరణం నెలకొంది. పసుపు వస్త్రాలను ధరించి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి కావళ్లు పట్టుకుని శరవణభవుని నామస్మరణతో కావళ్ల మొక్కు సమర్పించుకున్నారు. ఆదివారం, సోమవారం రెండు రోజులు కృత్తిక నక్షత్రం ఉండటం తో మధ్యాహ్నం నుంచి విజ్ఞానగిరి భక్తజన సంద్రంగా మారింది. భక్తుల మధ్య తొక్కిసలాటలు లేకుండా క్యూలైన్లను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. నారద పుష్కరిణిలోను ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఆడికృత్తిక సందర్భంగా విజ్ఞానగిరిపై కొలువుదీరిన కుమారస్వామికి విశేష పూజ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం చందనరూపుడై భక్తులకు దివ్యదర్శనం కల్పించారు. ఆడికృత్తిక సందర్భంగా ఇంద్రవిమానంపై శ్రీ వల్లి దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్య స్వామిని చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఉదయం నుంచి రాత్రి వరకు 70వేల మంది వరకు భక్తులు దర్శనం చేసుకుని ఉండవచ్చునని అధికారులు భావిస్తున్నారు

## జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి:

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని డిజె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేట లో డిజె ఎఫ్ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ. జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లడమే కాకుండా తమ గురించి తమ కుటుంబం గురించి ఆలోచించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల హక్కులు సాధించుకోనేందుకు అందరూ కృషి చేయాలని యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగా కృషి చేయాలని అన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వాలి లేదా ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని హాస్పిటల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి జర్నలిస్టుకు కుటుంబానికి ఏడాదికి నాలుగు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ప్రతిరోజు ఒక లీటర్ పెట్రోల్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వార్తల సేకరణ అందిస్తున్న జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందే విధంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రులకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని డిజె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు.

## హైదరాబాదులో మహంకాళి బోనాల పండుగ

ఉదయం న్యూస్ వనపర్తి

హైదరాబాదులో మహంకాళి బోనాల పండుగలో వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్. బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు ఈరోజుహైదరాబాదులోని లింగంపల్లి మహంకాళి బోనాల పండుగకు అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజించడం జరిగింది.మహంకాళి బోనాలలో చివరి రోజు అయిన ఈరోజు బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని పూజించడం ఎంతో సంతోషదాయకమని ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ సంతోషంతో పండగల జరుపుకోవాలని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారు ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని సతీష్ యాదవ్ తెలిపారు. ఆయన వెంట హైదరాబాద్ నగర బీసీ సంఘం నాయకుడు రాజు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కోన హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సొసైటీ చైర్మన్ గా వెంకటపతి రాజు

### ప్రమాణ స్వీకార మహెూత్సవంలో తెలుగుదేశం నాయకులు సందడి

కౌతాళం ఉదయం న్యూస్



:: మండల కేంద్రంలో వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకర మహెూత్సవంలో తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు సతీష్ నాయుడు, అడివప్ప గౌడ్,టిప్పు సుల్తాన్చౌదరి బసవ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బజన హాల్ సొసైటీ చైర్మన్ గా మారెప్ప సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులుగా కురువ వీరేష్,కామవరం నబి ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని సొసైటీ తరఫున రైతులకు అందించాల్సిన సబ్సిడీ ఎరువులు వ్యవసాయ రుణాలు సకాలంలో అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ,బూత్ కమిటీ ఇన్చార్జులు, గ్రామాల కూటమి నాయకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని, %ఘూఖీ% డిమాండ్......

### అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి వినతి పత్రం అందజేసిన డి.ఎస్.ఎఫ్ నాయకులు

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



సోమవారం:-డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ వినోద్ మురళి మాట్లాడుతూ..... ఆదోని చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది... విద్యార్థుల నుండి పాసులు కట్టించుకొని సమయానికి విద్యార్థులకు విద్యార్థి బస్సు రాకపోవడంతో చాలా గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించకపోతే గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న డానిల్ అరవింద్ రాముడు కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కక్ష సాధింపు అరెస్టులను తక్షణమే ఆపాలి

### మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం.

### వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ .



తుగ్గలి: ఉదయం న్యూస్: కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎంపిక చేసుకొని కక్ష సాధింపుకు గురి చేస్తుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీ నాయకులను ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టు,లేని లిక్కర్ స్కామ్ ను సృష్టించి అరెస్టులను చేస్తున్నారని ఆరోపించారు.ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు గురి చేస్తున్నారన్నారు.ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు.ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామని తెలిపారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని,అధికారులు శాశ్వతం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అండగా ఉంటారని తెలిపారు. అనవసరమైన కేసులు పెట్టి మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూడడం సరైనది కాదని జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలియజేశారు.

## జాతీయ రహదారిలో అవినీతి మరియు మండలంలో జరిగిన భూకబ్జాలపై యమ్ఆర్ఓ కు వినతి :- సిపిఐ

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



బ్రహ్మంగారిమఠం మండలంలోని జాతీయ రహదారుల్లో జరిగిన పనులపై మరియు మండలంలో జరిగిన భూకబ్జాలపై విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం బి మఠం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కార్తీక్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ....... బ్రహ్మంగారిమఠం మండలంలో 2014 నుండి ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు వందల ఎకరాలు ఆక్రమించి ఆన్లైన్ చేసుకున్నారని ఆక్రమణలు అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతూ కమిషన్లు తీసుకొని వారికి ఆ భూమిని ఆన్లైన్ చేయించి ఇచ్చారని మండలంలోని ఒక్కో పంచాయతీలో 200 ఎకరాల పైబడి భూ ఆక్రమణ జరిగిందని పలుకుబడి కలిగిన నాయకులు వందల ఎకరాలు బినామీల పేర్లతో ఆన్లైన్ చేయించుకుని ఆక్రమించుకుంటుంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు రెండు ఎకరాలు ఇవ్వమని అడిగితే సంవత్సరాల తరబడి ఆఫీసు చుట్టూ తిప్పుకుంటున్నారే తప్ప వారికి న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు 2007 సంవత్సరం నుండి 2025 వరకు వందల ఎకరాలు ఐదు మంది ఎమ్మార్వోలు ఎవరికి తోచిన రీతిలో వారు ఆన్లైన్ చేసి భారీగా డబ్బులు సంపాదించుకొని వెళ్లారని ఏ ఒక్క ఎమ్మార్వో కూడా ఆక్రమణలను అడ్డుకునే స్థాయిలో పనిచేయలేదని ప్రస్తుతం వచ్చిన ఎమ్మార్వో ఏవైతే ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కుటుంబానికి 2 ఎకరాలు భూమి ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులు ఎన్హెచ్67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే కేటాయించిన భూములలో భారీగా అవినీతి జరిగిందని రేకలకుంటకు సంబంధించిన వీఆర్వో సర్వేరు ముడమాల మల్లేపల్లి కి సంబంధించిన వీఆర్వో సర్వేర్లు కీలక పాత్ర పోషించారని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులకు కూడా ప్రైవేటు వ్యక్తుల అకౌంట్లో నిధులు జమ చేయించేలా చేశారని, వీరిపై తక్షణమే విచారణ చేయాలని ఆయన పేర్కొన్నారు.




# ఏ. ఐ. యస్. బి 9 వ జాతీయ మహాసభ లను జయప్రదం చెయ్యండి :

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్. బి 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.

జాతీయ మహాసభలకు సంబంధించిన లోగోను ఆదివారం కడప నగరంలోని 7%ష్ట్ర% కేఫ్ మినీ హాల్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా జరుగుతున్న శుభ సందర్భంగా విద్యావంతులు మేధావులు, విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలుపునిచ్చారు.ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.వి.సుందర రామరాజు మాట్లాడుతూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9 వ జాతి మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నారని, దేశంలో కార్పొరేటీకరణ కాషాయకరణ ప్రైవేటీకరణ ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేటుపరం చేస్తూ నరేంద్ర మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని వారు వాపోయారు. కడప నగరంలో జరిగే జాతీయ మహాసభలలో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం మరియు నిరుద్యోగ యువకుల కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటూ ముందుకు సాగడానికి జాతీయ మహాసభలు ఎంతగానో దోహాద పడతాయని వారు తెలిపారు. 9వ జాతీయ మహాసభలను విద్యార్థులు మరియు యువకులు మేధావులు విద్యావంతులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు పాపి రెడ్డి పల్లి పృథ్వి,సగిలి రాజేంద్రప్రసాద్ మనోజ్,చిరంజీవి, విష్ణు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# బోధన సమయాన్ని భోంచేస్తున్న అధికారులు

## ఓ సగటు ఉపాధ్యాయుని ఆవేదన!!

## ముఖ్యమంత్రి గారు మీరైనా మా మొరాలకించండి!!!

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

విద్యా సంవత్సరంలో 220 పని దినాలు ఉంటాయి. ఈసారి 230 ఉన్నట్టుగా అకాడమిక్ క్యాలెండర్ పేర్కొన్నది. కాస్త అటు ఇటుగా 10 శాతం పని దినాలు పూర్తయ్యాయి, విద్యా ప్రాధాన్యతాంశంగా, ప్రక్షాశన పరువు సాగుతున్నట్టుగా, శిక్షణలతో మంచి రోజులు రానున్నట్లుగా, నమోదు శాతం పెరిగినట్లుగా ప్రచారంలో ఉన్న కథనాలకు, వాస్తవిక అంశాలకు మధ్య తీవ్ర అంతరాయం ఉన్నట్లుగా క్షేత్రస్థాయి వరశీలనలో అనేక విషయాలు బయటపడుతున్నాయి. విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం, ప్రభుత్వ పెద్దల మెప్పుకోసం కలెక్టర్లతో సహా అధికారులు చేస్తున్న ఆర్థరహిత చర్యల పట్ల సగటు ఉపాధ్యాయుడు విసుగెత్తి ఉన్నారు. ఎవరికీ చెప్పుకోలేని బాధలతో సతమతమవుతున్నారు. గత ఏడాది కాలంలో గుండె జబ్బులతో మరణించిన ఉపాధ్యాయుల సంఖ్యను, వారి మరణ కారణాలపై ఒక కమిటీ వేసి సమగ్ర పరిశోధన చేయవలసిన విద్యాశాఖ పెద్దలు ఎవరికి వారుగా ఒక సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్న రీతిలో విద్యా విభాగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. వాస్తవ విషయాలు సీఎం గారి దృష్టికి ఏనాటికి చేరి తన బంట్రోతు పనికి ఎన్నడు మోక్షం లభించి విజమైన ఉపాధ్యాయులుగా ఎప్పుడూ అవతారం ఎత్తుతామోనని టీచర్లు ఎదురు చూస్తున్నారు.

జూన్ 12 నుండి ఏం జరిగింది? జూన్ 12 నుండి విద్యా సంవత్సరం ప్రారంభమైంది. గడిచిన 20 రోజుల్లో అధికారిక వాట్సాప్ గ్రూపులో 18 సార్లు గూగుల్ ఫారం నింపాలని లింకు ద్వారా ఆదేశాలు ఇచ్చారని, నాలుగుసార్లు పాఠశాల పనివేళల్లో జూన్ మీటింగ్స్ నిర్వహించారని సాక్షాదారాలతో సహా ఒక టీచర్ చూపించారు. తల్లిదండ్రుల సమావేశం నిర్వహణపై 9.30 నిమిషాలకు ఉదయం బోధన సమయంలో జిల్లా విద్యాధికారి జూమ్ సమావేశం నిర్వహించడం పై ఉపాధ్యాయ వర్గాలు అసహనంగా ఉన్నారు. పంట నాటు వేసే సమయంలో ఎవరు వస్తారని, ప్రతి నెల తల్లిదండ్రులను పిలవడం, డాక్యుమెంట్లు, సమావేశం తాలూకు ఫోటోలు, సాక్షాధారాలు వెబ్సైట్లో నమోదు పరచడాన్ని ఉపాధ్యాయులు చాలా ఇబ్బందికరంగా భావిస్తున్నారు.పన్నెండు రోజులపాటు సాగిన బడిబాటలో రోజువారి సమోదు వివరాలు ఇది మండల కేంద్రానికి, అటు రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరిచామని, దానికి తోడు సీఆర్పీ నుండి రోజు ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. సీఆర్పీ లు నేటి వరకు 30 కాల్స్ పైగా వచ్చాయని, ప్రోగ్రెషన్ ఆక్టివిటీ, యూడైప్ అప్డేషన్, టెక్ట్స్ బుక్ ఎంట్రీ, నోట్ బుక్స్ ఎంట్రీ , యూనిఫారాలు,మరియు, ఇప్పుడు ఇంకా ఈపిలు,జిపిలు ఎంట్రీ పేరు మీదుగా ట్యాబ్, మొబైల్ ఫోన్లకు అనేక గంటలు అంకితమయ్యామని చెప్పారు. అటెండెన్స్ కాప్చర్ తో పాటు మధ్యాహ్నభోజనం అప్ లో నింపడం, కాంప్లెక్స్ గ్రూపులో వివరాలు షేర్ చెయ్యడం వంటి పసులకు గంట పైగా సర్వనాశనం అవుతుందన్నాడు. ఉపాధ్యాయులు గల తమ బడిలో ఒకరు ఒకరు రెండున్నర రోజులు, ఒకరు మూడు రోజులు సెలవులో ఉన్నారని, ఆ ఆరు దినాలలో సకాలమున బోధన జరగలేదని, ఈ 20 రోజుల్లో 30శాతం కాపలా కోసం పోతే మిగతా 7శాతం పనికిరాని సమాచార విప్లవానికి బలైందన్నారు. ప్రారంభ పరీక్ష పేరిట రెండు రోజులు,



యోగ పేరిట అర పూట చెట్లు నాటే కార్యక్రమానికి ఒక పూట

ఇలా మరో మూడు రోజులు వెరసి పది రోజులు పోయాయని, మిగిలిన 10,12 రోజుల్లో బహుళ తరగతి బోధనలో ఒక తరగతికి ఒక పాఠం చెబితే మరో తరగతి చూస్తూ ఉండిపోయింది. అన్నారు.

తీరా రోజు ఇంత సమాచారం పుంకాను పుంకాలుగా పాఠశాల నుండి రాష్ట్రం, కేంద్రం వరకు ప్రసారం జరుగుతూ ఉంటే సైకిళ్ళ పంపిణీ డేటా కోసం మళ్లీ బడిలోనే విద్యార్థుల వివరాలు అడగాల్సిన దీనావస్థ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈరోజు ఏ విద్యార్థి హాజరయ్యారో వారి చిరునామాతో సహా, ఆధార్ సంఖ్య మరియు ఫోటోతో సహా తెలుసుకునే వెసులుబాటు ఉండగా, పదవ తరగతి అమ్మాయిల సంఖ్య అధికారుల వద్ద లేక మళ్ళీ గూగుల్ ఫారం ద్వారా జడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వం మరియు అధికారులు చూపిస్తున్న చిత్తశుద్ధి ఈ విధంగా బహిర్గతమవుతుండన్నారు.

సీఆర్పీలు ఎందుకు?:

సమాచార సేకరణకు, మానిటరింగ్ కు, పాఠశాలకు విద్యాశాఖకు సమన్వయంగా పనిచేయాల్సిన సీఆర్పీ లు ఎక్కడ భౌతికంగా కనిపించడం లేదు, చాలా చోట్ల ఎం.ఆర్.సి లేదా కాంప్లెక్స్ పాఠశాలల్లో క్లర్కులుగా ఉంటున్నారు. ఫోన్లో, వాట్సాప్ లో మినహా ఉపాధ్యాయులతో నేరుగా కలిసే అవకాశం వారికి లేదు. ఉపాధ్యాయులు ఎవరైనా సెలవు పెడితే వారిని పాఠశాలకు పంపడం లేదు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు క్లరికల్ స్టాఫ్ ఉన్నప్పటికీ ఒక టీచర్ అనధికారికంగా అసిస్టెంట్ గా నియమించుకొని బిల్లులు వేయడానికి వాడుకుంటున్నప్పటికీ సి ఆర్ పి లను వారి సొంత పసులకు వినియోగించుకోవడం విచారకరంగా మారింది. ఏదైనా రిపోర్టులు ఇవ్వాల్సి వస్తే టీచర్లు ఒక పూట అన్ డ్యూటీ పేరుతో మండల విద్యా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది .ఈ విద్యా సంవత్సరం యూనిఫారాల కోసం మూడు పూటలు, పాఠ్యపుస్తకాల కోసం ఒకసారి, నోటు పుస్తకాల కోసం మరొకసారి పాఠశాల నుంచి ఎవరో ఒక ఉపాధ్యాయుడు మండల కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితి విద్యాశాఖ అధికారులు కల్పించారు. ఈ ఉద్దేశ్యంతో సిఆర్పి వ్యవస్థ ఏర్పడిందో, అది పక్కదారి పట్టడం వలన ఒకరు మండల కేంద్రాలకు వెళ్ళవలసిన పరిస్థితి ప్రభుత్వం కల్పించింది. ఏ ఉద్దేశం కోసం అయితే సీఆర్పీ వ్యవస్థ ఏర్పడిందో అది పక్కదారి పెట్టడం వల్ల నేడు బోధన సమయానికి గండి పడుతున్నది. ఒక సీఆర్పీ తన వరిధిలో మహా అయితే నుండి 10 పాఠశాలలు ఉంటాయి. నాలుగు రోజుల్లో మొత్తం సమాచారాన్ని సేకరించడమే కాక, యూడైస్, ఆన్లైన్ వర్క్ వంటి వాటిల్లో ప్రతి పాఠశాలకు సహకరించే అవకాశం ఉండగా, వారిని మొత్తానికి అజ్ఞాతం చేసి కంప్యూటరీకరణ క్లర్క్ గా మార్చేశారు..

కలెక్టర్ల విపరీత జోక్యం

పాఠశాలలు సజావుగా నడవడానికి, సౌకర్యాలు కల్పన కోసం, పర్యవేక్షణకు, ఇతర సలహాలు సూచనలకు, సమీక్షలకు కలెక్టర్ల జోక్యం అవసరమే. తానీ పేరు కోసం, అధికారులు దృష్టిలో పడి మంచి పోస్టింగులు పొందడం కోసం కొందరు కలెక్టర్లు శృతి మించిన పనులు చేస్తున్నారు. ఒక జిల్లా కలెక్టర్ ఎఫ్ ఎల్ ఎన్ ప్రగతి కోసం స్నేహపూరితంగా కావలసిన అన్నింటినీ మంజూరు చేసి “కాఫీ విత్ కలెక్టర్” కార్యకం నిర్వహించి ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి అటు ఎఫ్ ఎల్.ఎన్ ప్రగతికి, ఉపాధ్యాయుల ప్రేమకు పాత్రులయ్యారు. కానీ కొన్ని జిల్లాల్లో ఇచ్చిన బూట్లు, సాక్సులు రోజు వేసుకో వస్తున్నారా? లేదా? అంటూ గూగుల్ ఫారంలో నింపమనడం, వారు వెళ్ళిన రోజు ఎవరైనా విద్యార్థులు షూ, సాక్షులు లేకుండా ఉంటే టీచర్లను మందలించడం, మెమోలివ్వడం, వారు నిర్వహించే యూట్యూబ్ ఛానల్ బలవంతంగా పేరెంట్స్ ను సబ్ స్క్రైబ్ చేసుకోమని పదే పదే అధికారుల ద్వారా అడిగించడం, ఎంతమంది పేరెంట్లు సబ్స్క్రైబ్ చేసుకున్నారు తరగతి ద్వారా వివరాలను అడగడం ఇదంతా అవసరమా. తల్లిదండ్రులను పలుమార్లు ఆదేశించడం విడ్డూరంగా మారింది. ఇదే సమయాన్ని ఇదే అధికార యంత్రాంగాన్ని మరిన్ని పనులకు వినియోగిస్తే బాగుంటుందని పలు అభిప్రాయపడుతున్నారు.

## తక్షణమే రోడ్డు వేయించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

### ధన్యవాదాలు తెలిపిన మున్సిపాలిటీ 13 వ వార్డు ప్రజలు



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీరామ నగర్ వీధి లో చిన్నపాటి వర్షానికి వర్షపు నీటితో దయనీయంగా తయారైన రోడ్డు సమస్యను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారుల చేత రోడ్డు వేయించినందుకు 13వ వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి మైదుకూరు మున్సిపాలిటీ 13 వ వార్డు శ్రీరామ్ నగర్ వీధి రోడ్డు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అనే విషయం టీడీపీ నాయకులు పాశం మారుతీ , రేనాటి వెంకట సుబ్బయ్య ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు వెను వెంటనే మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసి ఇవాళ రోడ్డు వేయించటం జరిగిందని శ్రీరామ్నగర్ వీధి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.సందర్భంగా శ్రీరామ నగర్ వీధి ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే తమ సమస్యను తెలుసుకొని, వెంటనే స్పందిచి రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ధర్మపురం గోపాల్ ప్రమాణస్వీకారం

**నందవరం(ఉదయం న్యూస్ )**



మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ధర్మపురం గోపాల్ ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతరం చైర్మన్ గా ఎన్నికైన ధర్మపురం గోపాల్ కు, డైరెక్టర్ గా భీమ్ శేఖర్,నాగలదిన్నె మహేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవస్వామిరావు,మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్, వెంకట్రాంరెడ్డి,బండే గురువు స్వామి ,మాచపురం బడేసావలి, పేట ఉదయ్ కుమార్ గౌడ్, కైరవాడి వీరేష్ టిడిపి నాయకులు పోలీస్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోగనున్న పెళ్లి బాజాలు.. పెళ్లికి మంచి ముహూర్తాలు ఇవే..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మోగనున్న పెళ్లి బాజాలు.. పెళ్లికి మంచి ముహూర్తాలు ఇవే..ఈ నెల 25 నుంచి శ్రావణ మాసం ప్రారంభమవుతోంది. మళ్లీ తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. జులై 26, 30, 31, ఆగస్టు 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17, సెప్టెంబర్ 24, 26, 27, 28, అక్టోబర్ 1 ,2 ,3 ,4 ,8, 10, 11, 12, 22, 24, 29, 30, 31, నవంబర్ 1 ,2 ,7 ,8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30 తేదీల్లో పెళ్లికి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. భాద్రపద మాసం-21- సెప్టెంబర్ 21 వరకు ముహూర్తాలు లేవు. ఆగస్టు, సెప్టెంబర్ ,అక్టోబర్, నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగా పెళ్లిళ్లు జరగనున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఇప్పటికే ఆగస్టు రెండో తేదీ నుంచి పెళ్లిళ్లు భారీగా మొదలు కాబోతున్నాయి. ఆషాడ మాసంలోనే పెళ్లిళ్లకు సంబంధించి బంగారం అంగల్లలో బంగారు కొనుగోలు భారీగా జరిగాయి. కిరాణా షాపులు కూడా కితకితలు కోసం వారు తహతహలాడుతూ ముందడుగు వేస్తున్నారనటంలో ఎటువంటి సందేహం లేదు.

## ఘనంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి మూడవ వర్ధంతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

విద్యావేత్త సానపు రెడ్డి గోపాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, సానపురెడ్డి రామగోపాల్ రెడ్డి, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి,ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి తోపాటు పలువురి చేతుల మీదుగా గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**





సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేకులకుంట పంచాయతీ బూత్ నెంబర్ 230 లక్ష్మి బాలాజీ నగర్ నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బి.మఠం మండల మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి.

ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు అమరావతి, వెంకటసుబ్బయ్య, పెరుగు వీరయ్య, టిడీపి కార్యకర్తలు జయన్న, పెంచలయ్య, కృష్ణయ్య,పెరుగు పెద్ద వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, బ్రహ్మానాయుడు, కిట్టి గారి వెంకటేశు, రాజారత్నం నరసయ్య, సిద్ధం డెన్నీ,మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి మూడవ వర్ధంతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



విద్యావేత్త సానపు రెడ్డి గోపాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, సానపురెడ్డి రామగోపాల్ రెడ్డి, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి,ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి తోపాటు పలువురి చేతుల మీదుగా గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## రాయలసీమ నుంచి ముఖ్యమంత్రిగా ఎన్నికైన వారు సీమ ప్రాంతం కు వన గూర్చిందేమిటి. ఏవి.రమణ

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రిగా, పాలించిన వారు పాలిస్తున్న వారు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారైనా రాయలసీమ జిల్లాలలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాన్ని ఎంత అభివృద్ధి చేశారని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. ఈ సందర్భంగా దువ్వూరు పట్టణంలో రైతు సేవా సమితి నాయకులతో కలిసి రమణ మాట్లాడుతూ రాయలసీమలో ఉన్న ప్రతి జిల్లాలో ఉన్న పాల,పాడి పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ చక్కెర, దాన పరిశ్రమలు ఏ జిల్లాలో అక్కడ మూతపడిన ఏ జిల్లాలో కూడా నూతనంగా ఏ ముఖ్యమంత్రి పరిశ్రమలు తెరువ లేదు అలాగే నూతన తాగు,సాగునీటి ప్రాజెక్టులు ప్రజలకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు అందే విధంగా అందించలేదు అంతో ఇంతో రాయలసీమ ప్రజలకు తెలుగు గంగ వంటి సాగునీటి ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు, అటు తర్వాత బ్రతికుండగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 80 శాతం ప్రజలకు అందుబాటులోకి తెస్తే 20 సంవత్సరాల నుండి %ంతీ1,ంతీ%2, బ్రహ్మం సాగర్ వంటి ప్రాజెక్టులకు ప్రతి సంవత్సరం నీరు వస్తున్న ఆయకట్టు ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా నీరు పూర్తి అయకట్టు రైతుకు అందించేందుకు ప్రయత్నం చేయడం లేదు కేవలం ఆ ప్రాజెక్టుల పరిధిలోని చెరువులకు అది కూడా శాశ్వత జీవోల ద్వారా నీరు విడుదల చేయకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెరువులకు నీరు విడుదల చేసేది మీడియా ప్రచారం చేసుకుంటున్నారు, రాష్ట్రం విడిపోయినాక కూడా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఇద్దరు కూడా పాలించిన వాళ్ళు రాయలసీమ వాసులైన ప్రస్తుత ముఖ్యమంత్రి ఏపీ అంటే రాజధాని అంటే అమరావతి, ప్రాజెక్ట్ అంటే పోలవరం సాగునీటి ప్రాజెక్టు అనే విధానంతో నిదు లన్నీ కూడా ఆ ప్రాంతానికి కేటాయిస్తా ఉంటే, గత ముఖ్యమంత్రి విశాఖపట్నం ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ప్రయత్నం చేయడం జరిగింది. ఇప్పటికైనా రాయలసీమ ప్రాంతం ప్రజలు పార్టీలు రాజకీయాలకు అతీతంగా రాయలసీమ ప్రాంత సమస్యలపై ఏకమై ఉద్యమించకపోతే రాయలసీమ ప్రాంత ప్రజలభవిష్యత్తు మరింత దారుణంగా ఉంటుందని కావున రాయలసీమపై అవగాహన కలిగినప్రతి ఒక్కరూ తమ హక్కు కోసంప్రశ్నించాలనిరమణ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు మాడిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అర్ధాకుల కృష్ణయ్య, కటార్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పర్యటన

**ఉదయం న్యూస్ వనపర్తి**



20/07/2025 ఆదివారం వనపర్తి పట్టణం లోని 28వ వార్డు వెంగలరావు కాలనీ యందు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పర్యటన చేశారు ఈ వార్డులో ఇంకా జరగవలసిన అభివృద్ధి పనులను ప్రజలను అడిగి తెలుసు కున్నారు మంచి పరిపాలన వార్డు అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవాలని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుపలుస రమేష్ గౌడ్ అన్నారు పట్టణబి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వార్డు పర్యటనలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి బిఆర్ ఎస్ పార్టీ మాజి కౌన్సిలర్లు బండారు కృష్ణ కంచ రవి పెండెం నాగన్న యాదవ్ ఉంగ్లం తిర్మల్ స్టార్ రహీం కోప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, పార్టీ నాయకులు జానంపేటశ్రీనివాసులు సూగురు మురళి సాగర్ మాదరావ్ పల్లి బాలరాజుడి, దానెలు యుగందర్ రెడ్డి నందిమల్ల రమేష్ సూగురుసూర్యావంశం గిరి గోకం శివ సూర్యావంశం మునికుమార్, బొడ్డుపల్లి సతీష్ మంద రాము అనుపటి రాము వాగ్రాల సాయిబాబావెల్డింగ్ కృష్ణయ్య లు పర్యటించారు.

## బాల్యస్నేహితున్ని పరామర్శించి మృత్యురాలుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి .

**ఉదయం న్యూస్ వనపర్తి**



పాన్ గల్ గ్రామానికి చెందిన కొత్త.ఆనంద రెడ్డి సతీమణి కీ"శే" కొత్త చంద్రకళ నిన్న రాత్రి స్వర్గస్తులైనారు. ఇట్టి విషయం తెలుసుకున్న లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బిమాజీ మంత్రి వెంట తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా... ఏవో రవి

**మద్దికేర:ఉదయం న్యూస్**



: రైతుల ప్రస్తుత సాగుకు అవసరమగు యూరియా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. సోమవారం రోజున మండల పరిధిలోని గల పెరవలి, అగ్రహారం మరియు మద్దికేర రైతు సేవ కేంద్రం–2 ల యందు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. యూరియా కావలసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భోజరాజు,ప్రవళిక మరియు ఎంపీఈఓ మాధవి లత,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుబేర మూవీ తరహాలో నెల్లూరులో భారీ స్కాం.?

**నెల్లూరు, ఉదయం న్యూస్**




యాక్సిస్ బ్యాంక్ కేంద్రంగా రూ.10.60 కోట్ల స్కామ్ చేసిన కేటుగాళ్ళు,అమాయక గిరిజనులకు లోన్‌లు ఇప్పిస్తామంటూ సుమారు 56 మంది పేరిట లోన్లు కాజేసిన చీటర్స్?ఫేక్ కంపెనీలు ఏర్పాటు చేసి గిరిజనుల పేరు మీద యాక్సిస్ బ్యాంక్ లో లోన్లు తీసుకున్న కేటుగాళ్ళు,
2024లో వాసుదేవ నాయుడు, అల్లాభక్షు, శివ, వెంకట్ అనే వ్యక్తులు మీద ముత్తుకూరు పిఎస్ లో ఫిర్యాదు చేసిన బ్రాంచ్ మేనేజర్ మదన్ మోహన్
ఈ భారీ స్కాం లో బ్యాంకు ఉద్యోగుల పాత్ర పై కూడా అనుమానాలు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిసిన

**డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గ అట్లూరు మండలము వేములూరు గ్రామ వాస్తవ్యులు దేవర సీమయ్య నిన్నటి దినమున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో మండల టిడిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## అంకాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట లో

**డీసీసీబీ చైర్మన్ సూర్య నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు**



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలము సంద్రపల్లె గ్రామములో శ్రీ అంకాలమ్మ దేవాలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవము జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భముగా ఆదివారం ప్రముఖ కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి జడ్పిటిసి జయరామిరెడ్డి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమములో పాల్గొన్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది

# ప్రజ్ఞాపూర్ గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ

### ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్:

**గజ్వేల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం, రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్ లు ఉంటే, 16, 18 పరిషత్ లు బిఆర్ఎస్ సొంతం చేసుకోబోతున్నది.సిద్దిపేట జిల్లాలో 26 మండలాలు ఉంటే, మెజార్టీ మండలాల్లో గెలవాల్సిన అవసరం ఉంది.
అందరం కలిసి ఒక కుటుంబం లాగా పని చేయాలి.
ఆత్మ విశ్వాసం ఉండాలి కానీ, అతి విశ్వాసం ఉండకూడదు.ఎట్లుండె తెలంగాణ ఎట్ల అయ్యింది అనేది ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెప్పాలిఆరోజు నీళ్ళు ఎట్ల వచ్చాయి, ఈ రోజు మంచి నీళ్ల ఎట్ల వస్తున్నయి.
కేసీఆర్ ఉండగా, ఇంటింటికి వచ్చి చెత్త తీసుకుపోయే వారు ఇప్పుడు దిక్కులేదుడీజిల్ పోయించేందుకు పైసలు లేక తాళాలు అప్పజెప్పి వెళ్లిపోయిన పరిస్థితి లేదు.
చెత్త ఎత్తెటోళ్లు లేరు, బుగ్గలు వేసేవాళ్లు లేరు, మంచి నీళ్ల పైపు పగిలిపోతే అతుకపెట్టేవాడు లేడు.
కొత్తగ చేసింది లేదు, ఉన్నది నడిపించే సత్తా లేదు.
ఇవన్నీ స్వీయ అనుభవంలో ఉన్నవే. ప్రజలకు గుర్తు చేస్తే చాలుమొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు అని మాట తప్పిండు.12వేల ఉద్యోగాలు ఇచ్చి, 60వేలు ఇచ్చినం అని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నరు.
కేసీఆర్ గారు లక్షా 68వేల ఉద్యోగాలు ఇచ్చారు.
రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్ లోని విద్యార్థులు, నిరుద్యోగులు సిద్దమయ్యారు
రాహుల్ గాంధీ పత్తా లేడు, రేవంత్ రెడ్డి పోలీసు వలయం పెట్టుకొని తిరుగుతున్నడు.
అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు పెంచుతా అని మోసం చేసిండు.కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదు, కాని రకరకాల కారణాలు చెప్పి 2లక్షల పింఛన్లు కోత పెట్టిండుఅవ్వాతాతలకు ఇద్దరికి పింఛన్లు ఇస్తమని మాట తప్పిండు రేవంత్ రెడ్డినాలుగు వేల పెంపు దేవుడెరుగు 20నెలల్లో రెండు నెలల పింఛన్లు ఎగ్గొట్టిండు.రైతులను దగా చేసిండు రేవంత్ రెడ్డి
బోనస్ పేరిట చెల్లిస్తామన్న 1200 కోట్లు ఇప్పటికీ చెల్లించలేదు.యూరియా కోసం పాస్ పుస్తకాలు, చెప్పులు లైన్లో పెట్టాల్సిన దుస్థితి.
బిఆర్ఎస్ పాలనలో ఏనాడైనా ఎరువుల కోసం లైన్ల నిలబడ్డరా?కాంగ్రెస్ వచ్చింది మల్లా రైతులకు తిప్పలు మొదలైనయి.కరోనా వచ్చినా కూడా కేసీఆర్ గారు రైతు బంధు ఆపలేదు
11 విడతల్లో 73వేల కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో వేసిండు కేసీఆర్కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య ఇస్తే, రేవంతు ఓట్లకు ఓట్లకు మధ్య రైతు బంధు ఇస్తున్నడు
ఇప్పటికే రెండు సీజన్ల రైతు బంధు ఎగ్గొట్టిండు.
రైతు బంధు సకాలంలో, సక్రమంగా రావాలంటే కాంగ్రెస్ ను ఓడగొట్టాలె.జనుము, జీలుగు విత్తనాలు కూడా కాంగ్రెస్ పాలనలో దొరకని పరిస్థితి.విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, కరెంటు.. ఇవేవి ఇవ్వలేని చేతగాని సర్కారు కాంగ్రెస్
రైతులు ఎందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి?
రైతులతో చర్చ పెట్టాలె. వారికి అన్ని గుర్తు చేయాలె
ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనొచ్చు అని నాడు చంద్రబాబు అన్నడు.
కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలో ఎకరం అమ్మితే, ఆంధ్రాలో పది ఎకరాలు వచ్చే పరిస్థితి వచ్చిందన్నడు.
కానీ ఇప్పుడు రేవంతు సీఎం అయ్యాక సీన్ మల్లా రివర్స్ అయ్యింది.పెండ్లికోసమో, చదువుల కోసమో భూములు అమ్ముకునే పరిస్థితి లేదు. ఇంకో రెండు యేండ్లు కాంగ్రెస్ పాలన ఉంటే భూముల రేట్లు సగానికి సగం అవుతాయి.రెండేండ్లలో తెలంగాణ ఆగమైంది.
పాలన చేతగాదు, దిక్కుమాలిన మాటలు, అడిగితే కేసులు.
ప్రజలందరూ కేసీఆర్ మల్లా రావాలని, సీఎం కావాలని కోరుకుంటున్నారు.

## ఆధార్‌లో సమూల మార్పులు..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



**తండ్రి/భర్త పేరు తొలగింపు..**

**పుట్టిన తేదీకి బదులు పుట్టిన సంవత్సరం మాత్రమే.!**

**యూఐడీఏఐ ఉత్తర్వులు.. ఇప్పటికే అమల్లోకి..**

**హమ్మయ్య... తల్లిదండ్రులకు పెద్ద తలనొప్పి తప్పినట్టే..!**

ఆధార్ కార్డులో సమూల మార్పులు చేపట్టింది కేంద్ర ప్రభుత్వం ఆధార్లో తండ్రి / భర్త పేరు తొలగింపు చేశారని అలాగే పుట్టిన తేదీకి బదులు పుట్టిన సంవత్సరం మాత్రమే కార్డులో ఉండాలని యుఐడీఏఐ ఉత్తర్వులు ఇప్పటికే అమలులోకి వచ్చాయి . ఈ కార్డు మొబైల్ సిమ్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు, ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ఎన్నో అవసరాలకు గుర్తింపుగా తీసుకునే ఆధార్ కార్డులపై ఇక నుంచి తండ్రి/భర్త పేరు ఉండదు. ఆధార్‌లో పేరు కింద ఉండే ఈ వివరాలను తొలగించారు. నిజానికి మొదట్లో తండ్రి/భర్త పేరు అని ఉండేది. తర్వాత కేరాఫ్ అని మార్చారు. ఇప్పుడు పూర్తిగా తొలగిస్తూ 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ)' నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి కొత్త ఆధార్ నమోదులో తండ్రి/భర్త వివరాలు సమర్పించాలని కోరబోమని యూఐడీఏఐ తెలిపింది. అలాగే పుట్టినతేదీకి బదులు ఇకనుంచి కేవలం పుట్టిన సంవత్సరాన్నే నమోదు చేస్తారు.లి

దీనికి సంబంధించి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు ఉత్తర్వులు జారీచేశారు. కొత్త మార్పులను గతంలోనే పేర్కొనగా.. ఈ నెల 18 నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే తండ్రి/భర్త పేరు ఉన్న ఆధార్ కార్డులను అప్‌డేట్ చేస్తే ఆ పేర్లు తొలగించబడతాయి. అలాగే పుట్టినతేదీ స్థానంలో పుట్టిన సంవత్సరం మాత్రమే వస్తుంది. 18 ఏళ్లలోపు ఉండే పిల్లల (మైనర్ల) ఆధార్‌లోనే మాత్రమే కేరాఫ్ స్థానంలో వారి తండ్రి పేరు ఉంటుంది.

హమ్మయ్య... తల్లిదండ్రులకు పెద్ద తలనొప్పి తప్పినట్టే! ఇక పాఠశాలల్లోనే ఆధార్ అప్డేట్..!
పిల్లల ఆధార్ కార్డు కోసం తల్లిదండ్రులు పడే శ్రమ అంతా అంతా కాదు. పనులన్నీ మానుకొని.. ఆధార్ సెంటర్లో కిలో నుంచొని ,వారి భర్త్ సర్టిఫికెట్, ఇతర పత్రాలని దగ్గర పెట్టుకొని అబ్బో అది పెద్ద ప్రాసెస్. పైగా ఐదేళ్ల లోపు చిన్నారులకు బాల ఆధార్ మాత్రమే ఇస్తారు. ఐదేళ్ల తర్వాత దాన్ని మళ్ళీ అప్డేట్ చేయించాలి. అది కూడా తల్లిదండ్రులకు పెద్ద తలనొప్పి ప్రస్తుతం ఆధార్ సెంటర్ అంటే గంటల తరబడి ఆపులు కాయాలని చిరాకు అందరిలో కనిపిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యు ఐ డిఏ ఐ) కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై పిల్లల ఆధార్ కార్డు అప్డేటను వారి పాఠశాలల్లోనే జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆశిస్తుంది ప్రభుత్వం.

దేశంలో దాదాపు ఏడు కోట్ల మందికి పైగా పిల్లలు తమ వేలిముద్రలను ఆధార్ కార్డు కోసం ఇవ్వాల్సి ఉండటంతో వాటి సేకరణకు పాఠశాలలకే బయోమెట్రిక్ కేంద్రాలు పంపించాలని యుఐ డిఏఐ భావిస్తుంది .రెండు నెలల తర్వాత ఇది కార్యరూపం దాల్చనుంది. దశలవారీగా దీన్ని విస్తరించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐదేళ్ల లోపు చిన్నారులకు వారి బయోమెట్రిక్ వివరాలు తీసుకోకుండానే ఆధార సంఖ్యను కేటాయిస్తున్నారు. వారికి ఐదేళ్లు వచ్చాక ఫింగర్ ప్రింట్ ఇచ్చి కార్డును అప్డేట్ చేసుకోవాలి ఏడేళ్లు వచ్చిన తర్వాత కూడా ఇలా చేసుకొని వారి ఆధార సంఖ్యల తొలగింప జరుగుతుంది అని యు ఐ డి ఏ ఐ నిబంధనలు చెబుతున్నాయి.5?7 మధ్యన అయితే ఉచితంగా ఆ తర్వాత 100 రూపాయల రుషంతో ఆధార్ కార్డు అప్డేట్ చేస్తారు. పాఠశాలలో ప్రవేశాలు ప్రవేశ పరీక్షలకు నమోదు ,ఉపకార వేతనాలు పొందడం ,ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలు, వంటి వాటికి బయోమెట్రిక్ అప్డేట్ తో ఉన్న ఆధార అవసరం కావడంతో పాఠశాలలకు వెళ్లి పిల్లల నుంచి బయోమెట్రిక్ సేకరించే ప్రణాళికతో ఉన్నామని యు ఐ డి ఏ ఐ ముఖ్య కార్యనిర్వాధికారి సీఈవో భువనేశ్వర్ కుమార్ వెల్లడించారు ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా మొదలు పెడితే.. ఇక తల్లిదండ్రులకు ఆధార్ సెంటర్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి తప్పుతుంది. ఏది ఏమైనా ఈ విధమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం దేశ ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశిద్దాం...

## వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణస్వీకారం

**కౌతాళం ఉదయం న్యూస్::**



మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అనంతరం చైర్మన్ గా ఎన్నికైన వెంకటపతి రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివ మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్,కురుగోడు, దోడ్డన్న గౌడ్,అబ్దుల్ రెహ్మాన్,సోమశేఖర చౌదరి,శివప్ప గౌడ్,సిద్దు,రాజా బాబు, మంజునాథ ధని, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.


## కళ్యాణ మహోత్సవానికి మంత్రి ఆనంను ఆహ్వానించిన ఫిట్ పర్సన్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

భూత, భవిష్యత్తు, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంలో ఆగస్టు నెల ఎనిమిదో తారీఖున బ్రహ్మంగారిమఠం లో శ్రీ మాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కల్యాణ మహోత్సవము జరుపుతున్నామని ఆ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగినదని అందుకు మంత్రిగారు సుముఖత వ్యక్తం చేస్తూ తప్పకుండా ఈ మాస కల్యాణ మహోత్సవానికి తాను హాజరవుతానని మంత్రి చెప్పినట్లు బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిని కలిసిన సందర్భంలోనే ఆగస్టు నెలలో జరిగే మాస కల్యాణ మహోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను కూడా మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో మొట్టమొదటిసారిగా ఈ యొక్క మాస కల్యాణ మహోత్సవం ప్రతినెల జరపడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత మాత గోవింద మాంబతో కలిపి కళ్యాణం జరుగుతూ ఉండేదని ఇప్పుడు నెలకోసారి ఈ మాస కళ్యాణం జరగడం భక్తులు స్వామివారి కల్యాణాన్ని దగ్గరుండి చేపించే అవకాశం బ్రహ్మంగారిమఠం వారు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ మాస కల్యాణ ఉత్సవాన్ని స్వామి వారి భక్తులు అందరూ, విరివిగా ఉపయోగించుకొని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలు, భక్తులకు మంత్రి పిలుపునిచ్చారన్నారు. అలాగే స్వామివారి రథం మాడవీధులు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారములు ఉంటాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం అల్లుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మాస కల్యాణ మహోత్సవాలను నెలనెలా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులు వారి వారి పేర్ల మీద చేపించేందుకు సులువుగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని రితీష్ కుమార్ అని పిలుపునిచ్చారు. అలాగే ఈ మాస కల్యాణ మహోత్సవాలలో పాల్గొనేందుకు తమ కుమారుల పేరిట రెండు లక్షల రూపాయలు ఈ యొక్క మాస కళ్యాణంనకు శాశ్వత ఉభయదారులుగా ఉంటాము అని రితీష్ కుమార్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగినదని బ్రహ్మంగారిమఠం దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మఠం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యంను అభినందిస్తున్న వైసీపీ నేతలు

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొలువులలో భాగంగా కడప జిల్లా [illegible] నియోజకవర్గానికి చెందిన రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవిని ఇచ్చారు. రెడ్యం కు రాష్ట్ర కార్యదర్శి పదవి రావడం పట్ల నియోజకవర్గంలోని పలువురు నేతలు ఆయన స్వగృహమైన కాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో ఉన్న తనను పలువురు నేతలు , కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రెడ్యంను కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను చాలా కాలం నుంచి పనిచేస్తున్నానని గత ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని అయితే తనను గుర్తించి తనకు రాష్ట్ర కార్యదర్శి పదవిని అప్పజెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి రుణపడి ఉంటానని
పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నా పదవి వచ్చేందుకు కృషిచేసిన మా పెద్దాయన మా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మైదుకూరు మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లి రఘురాం రెడ్డి గారికి ,కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి ,అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నన్ను అభినందించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన వస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు వైసీపీ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## మండలంలోని విద్యా రంగ, రోడ్లు, మౌలికసదుపాయాల సమస్యలు పరిష్కరించాలి..... డివైఎఫ్ఐ

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూలై 21**

మండలంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు గ్రామీణ ప్రాంతాల రోడ్లు,మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వము ,అధికారులు విఫలం అయ్యారని వెంటనే మండలంలోని ప్రధాన సమస్యలైనా వీటిని పరిష్కారం చేయాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు డిమాండ్ చేశారు....

సోమవారం నాడు స్థానిక ఎంపీడీవోకు డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం నాడు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో ముఖ్యమైన రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాల లోపం తో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వర్షాకాల సీజన్ నేపథ్యంలో ఈ బాధలు మరింత ఎక్కువయ్యాయనీ ఈ నేపథ్యంలో మండలంలోని ప్రధాన రోడ్డైన ఈదుల




దేవరబండ నుండి బేతపల్లి రోడ్డు ,కప్పట్రాళ్ల నుండి బండగట్టు రోడ్డు, గుండ్లకొండ టు బేతపల్లి రోడ్డు, కర్నూలు బళ్లారి రోడ్డు నుండి పొట్లపాడు రోడ్డు, ఇంకా చాలా గ్రామీణ ప్రాంతాల రోడ్లు అసౌకర్యంగా ప్రజలను ఇబ్బందులు గురి చేసే విధంగా ఉన్నాయనీ రోడ్లమీదకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉందన్నారు కావున వెంటనే నూతన రోడ్ల నిర్మాణం మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగా గ్రామాలలో సరైన సిసి రోడ్ల వ్యవస్థ లేక ఇళ్ళ ముందరే మురుగునీరు నిలిచి తీవ్ర అనారోగ్యాలకు, వ్యాధులకు గురవుతున్నార%ni% పేర్కొన్నారు వెంటనే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని శుభ్రపరచాలని కోరారు ఈ సంవత్సరం విద్యా సంవత్సరం మొదలైంది టీచర్లను బదిలీలు జరిగాయి అయితే ఇంతవరకు చాలా స్కూళ్లలో బదిలీ అయిన టీచర్లు రాలేని నేపథ్యంలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారni పేర్కొన్నారు మండలంలోని గ్రామీణ ప్రాంతాల లింక్ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి అదేవిధంగా మరమత్తులు నిర్వహించాలనీ గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టి ప్రజలను వ్యాధుల నుండి కాపాడాలని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి గ్రామాలను శుభ్రపరచాలని. విద్యా సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో బదిలీ అయిన టీచర్లు సంబంధిత పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు మండల కేంద్రంలో హాస్టల్ లో వెంటనే పునరుద్ధరించాలనీ ఈ ప్రాంతం విద్యార్థుల కలగా ఉన్నటువంటి మోడల్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టాలనీ కేజీబీవీ పాఠశాలను తరచుగా సందర్శించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలనీ వారు ఎంపీడీవో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు చిన్న వీరేంద్ర నాయుడు మహేష్ వీరన్న హనుమంతు చిన్న రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు....

## అమెరికాలో సత్తా చాటిన కలసపాడు యువకుడు...

పలు ప్రాజెక్టులలో కీలక పాత్ర.. ప్రతిష్టాత్మక టకా అవార్డు స్వీకరణ...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




అమెరికాలో బద్వేలు నియోజకవర్గం కలసపాడు యువకుడు సత్తా చాటాడు.. సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ప్రతిష్టాత్మక పాత్ర పోషించి పలు ప్రాజెక్టులలో పరిశోధనలు చేశారు. అమెరికా దేశంలోని ప్రతిష్టాత్మక టకా అవార్డు విజేతగా నిలిచి పలువురికి ఆదర్శంగా మారారు... కలసపాడు కు చెందిన కామిశెట్టి చిన్న సత్యనారాయణ రంగలక్ష్మమ్మల కుమారుడైన కామిశెట్టి జ్యోతి నరసింహ సాయి నితేష్ చిన్న వయసులోనే పలు శాస్త్రీయ పరిశోధనలు పూర్తి చేసి గొప్ప ప్రతిభ చాటారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొంది,పలు అవార్డులు స్వీకరించారు. నితేష్ యువ శాస్త్రవేత్తలకు స్ఫూర్తిగా నిలిచి వారిలో ప్రేరణ కలిగిస్తున్నారు. నితీష్ బీటెక్ హైదరాబాదులోని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. అనంతరం వరంగల్ నిట్ లో పీజీ మరియు పీహెచ్డీ పూర్తి చేసి రీసైకిల్ అగ్రిగెడ్స్ స్టీల్ ఫైబర్స్ పై పరిశోధనలు చేసి డాక్టరేట్ స్వీకరించారు. అనంతరం అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో చేసిన పనులు పరిశోధనలకు గాను టెక్సాస్ అగ్రిగెట్ అండ్ కాంక్రీట్ అసోసియేషన్ టకా సంస్థ నుండి కాంక్రీట్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన రంగంలో అవార్డులు పొందడం పై పలువురు నితీష్ ను ప్రశంసిస్తున్నారు..

## హాస్టల్స్ నందు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలి.

**సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి**

**యస్. షాబీర్ భాష ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ బీసీ,ఎస్ సి బాలికల వసతి గృహమునకు దరఖాస్తు చేసుకున్నటువంటి ప్రతి విద్యార్థికి హాస్టల్ సిట్టు కేటాయించాలని, ఈరోజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు విష్ణు లు మాట్లాడుతూ

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ మాచని సోమప్ప ప్రాథమికోన్నత పాఠశాల మరియు కళాశాలలో2025-2026 విద్యా సంవత్సరం విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు బీసీ హాస్టల్ కు 280 మంది విద్యార్థినీలు ఎస్సీ హాస్టల్ కు 80 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకొని నెల రోజులు కావస్తున్న సంక్షేమ హాస్టల్లో వసతి కోసం నిరీక్షిస్తూ సుదూర ప్రాంతాల నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి విద్యార్థులు స్కూల్,మరియు కళాశాల రావడానికి ఇబ్బంది పడుతూ ఇంటి దగ్గరే ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు, హాస్టల్ వసతి లేకపోతే విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని వారు ఈ సందర్భంగా తెలిపారు, తక్షణమే జిల్లా కలెక్టర్ గారు మరియు బీసీ వెల్ఫేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ అధికారులు చొరవ తీసుకోని ఎమ్మిగనూరు పట్టణం నందు ప్రవేట్ బిల్డింగ్ తీసుకొని అయినా విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని అదేవిధంగా బీసీ ఎస్సీ హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కరీముల్లా చౌదరి,రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కిరణ్ ను ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వ్యాయామ ఉపాధ్యాయ సమస్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చందు నాయక్ రాష్ట్ర నాయకులతో మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలతో వ్యాయామ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్టా చరోచూపాలని ఆయన వారికి తెలియజేశారు. అదేవిధంగా క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కొరకు జోనల్ గేమ్స్ ను జరిపే విధంగా చర్యలు చేపట్టాలని వ్యాయమ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్ తెలియజేశారు.

## లబ్ధిదారుల పేస్ యాప్ ను రద్దు చేయాలి : సీఐటీయూ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ: ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీ బాలింతలకు చిన్న పిల్లలకు సేవ చేయడమే లక్ష్యం అని ఈ లక్ష్యాన్ని నిర్వీర్యం చేసే పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని దీనివల్ల చాలామంది కి ఫేస్ యప్ పడకపోవడం వల్ల సరుకులు తీసుకోలేక గంటల తరబడి అంగన్వాడీ సెంటర్ల చుట్టూ తిరగవలసి వస్తుందని లబ్ధిదారుల పేస్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ వెంటనే రద్దు చేయాలని సెంటర్ నిర్వహణకు ఒక యాప్ మాత్రమే నిర్వహించాలని పోషన్ ట్రాక్ బాల సంజీవిని యాప్ రద్దు చేసి ఈ కేవైసీ చేసే ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని సంతకాల ద్వారానే గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు సరుకులు ఇవ్వాలని ఓటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో భాగంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని అలాగే ఎప్పుడో 2022లో సెల్ ఫోన్లు ఇచ్చారు కానీ అవి ఏవి పనిచేయడం లేదని కొత్త సెల్ ఫోన్ తో పాటు 5%స్త్ర% సిమ్ ఇవ్వాలని అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ నాయకురాలు వెంకట నరసమ్మ, పెద్దక్క, నాగమణి, పద్మ, రజిని, శాంతమ్మ, లావణ్య తో పాటు అంగన్వాడీ ఆళ్లగడ్డ ప్రాజెక్టు లోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## అస్సాం లోని పేద మరియు మైనార్టీ వర్గాల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం వెంటనే ఆపాలి : SDPI ఆళ్లగడ్డ అసెంబ్లీ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని స్థానిక నాలుగు రస్తా కూడలి నందు అస్సాంలోని పేదలు మరియు మైనార్టీలపై అస్సాంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో SDPIనంద్యాల జిల్లా కమిటీ మెంబర్ జాఫర్ మాట్లాడుతూ అస్సాంలోని బిజెపి ప్రభుత్వం రాక్షతత్వంగా వ్యవహరిస్తుందని పేదలు, అణగారిన వర్గాల మరియు మైనార్టీ వారికి చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అన్యాయమని ఇటువంటి మూర?పు చర్యలను మరియు రాజ్యాంగ విధ్వంస చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలని దీనిని ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. SDPI ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తార్ గారు మాట్లాడుతూ 2014 తర్వాత కేంద్రంలో మరియు అస్సాంలో అధికారంలో వచ్చిన బిజెపి కేవలం మత రాజకీయాలు చేస్తూ ముఖ్యంగా మైనార్టీలను హింసించి, మైనార్టీలను బూచిగా చూపించి మెజారిటీ ఓట్లు పొందాలనే ప్రయత్నంలో భాగంగానే ఎల్లవేళలా మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తుందని అందులో భాగంగానే అస్సాంలోని 1080 మంది పేదల మరియు మైనార్టీ వర్గాల గృహాలను రాత్రికి రాత్రి కూల్చివేసి అక్కడ ఉంటున్న వారిని తరిమేయడం జరిగిందని దానికి వ్యతిరేకంగా స్థానికులు నిరసన వ్యక్తం చేస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించి ఫైరింగ్ కూడా జరపడం చాలా హేయమైన చర్య అని ఇటువంటి మతోన్మాద పార్టీని ప్రతి ఒక్కరూ కలిసి వ్యతిరేకించాలని మరియు ఈ బీజేపీ సిద్ధాంతాలను భూస్థాపితం చేసే వరకు సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని మరియు ముఖ్యంగా ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితులకు సహాయ అర్థం గా ముందుంటామని తెలిపారు మరియు వెంటనే అస్సాం ప్రభుత్వము ఇటువంటి హేయమన చర్యలను ఆపాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించి ఇవ్వడం వారి బాధ్యత అని,వెంటనే బాధితులకు సహాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

ఆళ్లగడ్డ %JAC% కమిటీ కన్వీనర్ బీరువా భాష, అఖిల భారత రజక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గారు, మాల సంఘ పి ఓబులేసు మాట్లాడుతూ దేశంలో ఎల్లవేళలా మైనార్టీలను, రైతులను, కార్మికులను ఇబ్బందులకు

గురిచేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేదాకా పోరాడుతామని మరియు బిజెపికి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి అండగా ఉంటామని తెలుపుతూ అస్సాంలోని బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో %SDPI% జిల్లా కమిటీ నెంబర్ జాఫర్, ఆళ్లగడ్డ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ మరియు అసెంబ్లీ పంచాయతీ,కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంషుల్ హక్,ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ సీట్లు కేటాయించాలి పిడిఎస్ఓ

సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆదోని పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులు సీట్ల కోసం వాళ్ల చదువులును పక్కనపెట్టి రోజు రోజుకి హాస్టల్ చుట్టూ తిరుగుతున్నా కూడా సీట్లు లేవంటున్న హాస్టల్ వార్డెన్లు. మరియు దీనిని దృష్టిలో పెట్టుకొని హాస్టల్లో సీట్లు లేకపోతే తక్షణమే ప్రభుత్వం మరొక హాస్టల్ కొత్తగా ఏర్పాటు చేసి పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు సీట్లు కేటాయించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది హాస్టల్ సీట్లు దొరకకపోతే విద్యార్థులు వాళ్ళ చదువులకు దూరం అవుతున్న పరిస్థితి కనపడుతున్నది దీనిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే పేద బడుగు బలహీన వర్గాలు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికంగా ఉన్న సబ్ కలెక్టర్ గారిని కోరడమైనది ఈ కార్యక్రమంలో గణేష్ ప్రవీణ్ రాజేష్ పాల్గొన్నారు.

## అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**రాయచోటి, జూలై 21: (ఉదయం ప్రతినిధి)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్లిఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి



అందిన కొన్ని విజ్ఞప్తులులక్కిరెడ్డిపల్లి మండలం కాకులవరం గ్రామానికి చెందిన సుమలత తాను అంగన్వాడి సహాయకురాలిగా పనిచేస్తున్నానని తనకు తల్లికి వందనం నగదు రాలేదని నగదు వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. నందలూరు మండలం పాటూరు గ్రామపంచాయతీకి చెందిన నరసింహులు తాను పల్లె పండుగ కార్యక్రమంలో రహదారి నిర్మాణం చేశానని తనకు రావలసిన నగదు ఇంతవరకు రాలేదని నగదు తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. కేవీ పల్లి మండలానికి చెందిన భాష తనకు రెండు కాళ్లు లేవని, పేద వాడినని త్రిచక్ర వాహనాన్ని తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలల తనిఖీల నివేదికల పై చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సాంఘిక, వెనుకబడిన తరగతుల, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఉన్న వసతులు తదితర అంశాల తనిఖీ పైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 156 సంక్షేమ హాస్టళ్లను మరియు 2176 సంక్షేమ పాఠశాలలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. నీటి వసతి, మరుగుదొడ్లు, భోజనం తయారీ విధానం, తదితరాంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే తనిఖీ చేసిన హాస్టల్లో మరియు పాఠశాలలపై నివేదికలను సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు అందిన నివేదికల పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అత్యవసర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలను హాస్టల్లో మరియు పాఠశాలలలోని పరిష్కరించాలన్నారు. కొన్ని హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం వల్ల భూగర్భ జలాలకు ప్రమాదం ఏర్పడుతోందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా కాటన్ జౌళి బ్యాగులను ప్రజలందరూ వినియోగించాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తాంతంతో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం “స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర” కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

## ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 21:**



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సూపర్వైజర్ల నాగమణి , వెంకటలక్ష్మి కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యదర్శి డి శాంతమైన మాట్లాడుతూ, అంగన్వాడీలకు పనిచేయని ఫోన్లు ఇవ్వడం వలన సిగ్నల్ అందక ఇబ్బందులు పడుతున్నాము. రకరకాల యాప్ లు ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నారని ,అన్ని యాప్లు కలిసి ఒకే యాప్ గా చేయాలని ,పనిచేయని ఫోన్లు తీసుకొని వాటి స్థానంలో 5 జి ట్యాబులు ఇవ్వాలని, వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపల పిల్లల్ని అంగన్వాడి సెంటర్లో చేర్పించే విధంగా ప్రభుత్వ జీవో ఇవ్వాలని పెండింగ్లో ఉన్న కాన్వెంట్ బిల్లు ఇవ్వాలని ఎలాంటి నిబంధన లేకుండా అంగన్వాడీలందరూ తల్లికి వందనం అమలు చేయాలని , ఉచిత గ్యాస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రాధిక, పద్మ ,సువర్ణ రాణి, జయకుమారి, విజయ రాణి, నాగమణి ,వరలక్ష్మి, శాంతకుమారి, జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోరిక ఏంటి?



**తెలంగాణ:** మహారాష్ట్ర సరిహద్దులోని 14 గ్రామాలకు ఇద్దరేసి సర్పంచ్‌లు ఉన్నారు. అంతేకాకుండా ప్రజలకు రెండు రేషన్ కార్డులు, ఓటర్ ఐడీలు ఉన్నాయి. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక్కడి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి. వీరందరూ రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ గ్రామాలు తమవేనంటూ మహారాష్ట్ర, ఇరు రాష్ట్రాలు వాదించుకుంటున్నాయి. అసలు ఈ వివాదం ఎలా మొదలైంది? ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతున్నారు? అనే విషయాలు తెలుసుకుందాం.

అక్కడ ఒకే గ్రామానికి రెండు గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు ఉంటారు. ప్రజలకు రెండు ఓటర్ ఐడీలు, రెండు రేషన్ కార్డులు ఉంటాయి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిపాలిస్తాయి. విద్యాబోధన రెండు భాషల్లో సాగుతోంది. అంతేకాదండోయ్.. ఇద్దరు ముఖ్యమంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు వీరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 14 గ్రామాల్లో పరిస్థితి ఇది. దీనిపై రెండు రాష్ట్రాల మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ 14 గ్రామాలు తమవేనని, వాటిని విలీనం చేసుకుంటామని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణ ఆగ్రహానికి కారణమయ్యాయి.

### అసలేంటీ ఆ 14 గ్రామాల వివాదం?

కుమురంభీం జిల్లా (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని) కెరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14 గ్రామాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవి. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఆ ప్రాంతం తమకు అనుకూలంగా ఉందని భావించిన మహారాష్ట్ర ప్రభుత్వం.. 1987లో ఈ గ్రామాలను చంద్రపూర్ జిల్లాలోని జివితి తాలూకాలో కలిపింది. దీంతో వివాదం మొదలైంది. మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఈ గ్రామాలు తమవంటే తమవని ప్రకటించుకున్నాయి.

ఆ తర్వాత కొన్నాళ్లకు ఈ సమస్య పరిష్కారానికి సీకే నాయుడు కమిషన్‌ను ఏర్పాటు చేశాయి అప్పటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు. ఈ సమస్యను పరిశీలించిన సీకే నాయుడు కమిషన్.. అప్పటి ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా రిపోర్టు ఇచ్చింది. ఈ నివేదికపై అభ్యంతరం వ్యక్తం చేసిన మహారాష్ట్ర.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది.

సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో.. ఆ తర్వాత నుంచి ఈ గ్రామాల్లో ద్వంద్వ పరిపాలన కొనసాగుతోంది. గ్రామస్థులకు రెండు రాష్ట్రాల నుంచి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఓటర్ ఐడీ కార్డులు ఉన్నాయి. వారు రెండు రాష్ట్రాల్లో ఓటు వేస్తున్నారు. రెండు రాష్ట్రాల నుంచి సంక్షేమ పథకాలను పొందుతున్నారు. ఈ గ్రామా లకు రెండు గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పం చ్‌లు కూడా ఉన్నారు. ఇక వేర్వేరు సమయాల్లో రెండు రాష్ట్రాలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఈ గ్రామాల్లో తిరుగుతాయి. ఇక్కడి పాఠశాలల్లో మరాఠీ, తెలుగు మీడియంలో విద్యా బోధన జరుగుతోంది. రోడ్లు మహారాష్ట్ర వేయిస్తే.. తెలం గాణ కరెంట్ పోల్స్ వేసి విద్యుత్తు అందిస్తోంది. మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి బావన్‌కులే ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించామని ఇటీవల ఆయన ప్రకటించారు. అయితే, దీనిపై తెలంగాణ ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

### మహారాష్ట్ర వాదన ఇదే

ఈ 14 గ్రామాలు చంద్రపూర్ జిల్లా.. జివతి తాలూకాకు చెందినవని మహారాష్ట్ర చెబుతోంది. తమ వద్ద ఈ గ్రామాలకు సంబంధించిన పూర్తి రెవెన్యూ రికార్డులు ఉన్నాయని మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే ఇటీవల పేర్కొన్నారు. 1956లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు.. ఈ గ్రామాలు మహారాష్ట్రలో భాగంగా ఉన్నాయని వాదిస్తోంది.

ఈ గ్రామాల్లో నివసించే ప్రజలు ప్రధానంగా మరాఠీ భాష మాట్లాడుతారని.. వారి రోజువారీ కార్యకలాపాలు మరాఠీలోనే జరుగుతాయని మహారాష్ట్ర చెబుతోంది. ఇక్కడి ప్రజలు మహారాష్ట్రలో ఓటు వేస్తున్నారని, ఇక్కడే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని వాదనలు తెరపైకి తెచ్చింది. అంతేకాకుండా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు కల్పించామని చెబుతోంది.

### తెలంగాణ వాదన

ఈ వివాదానికి సంబంధించి కేకే నాయుడు కమిషన్ తీర్పు ఇచ్చిందని.. దాని ప్రకారం ఈ 14 గ్రామాలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమని తెలంగాణ వాదిస్తోంది. ఈ కమిషన్ తీర్పు ఆధారంగానే తెలంగాణకు ఈ గ్రామాలపై పరిపాలనా నియంత్రణ ఉందని చెబుతోంది. ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సరఫరా, సంక్షేమ పథకాలు అందిస్తోందని అంటోంది. అంతేకాకుండా ప్రజలు కూడా తెలంగాణలోనే ఉండాలని కోరుకుంటున్నారని చెబుతోంది. మహారాష్ట్ర ప్రకటనపై ఇక్కడ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తోంది. వారు తెలంగాణలోనే ఉంటడానికి ఆసక్తి చూపిస్తున్నారు. తమను తెలంగాణలోనే కొనసాగేలా చూడాలని కొమురం భీం అసిఫాబాద్ కలెక్టర్‌కు కొంత మంది స్థానికులు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మహారాష్ట్ర ప్రకటనకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని.. స్థానిక ప్రజాప్రతినిధులను అక్కడ ప్రజలు కోరుతున్నారు.

ఈ గ్రామాల్లోని ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారని తెలుస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచే ఇలాంటి పథకాలకు ఇక్కడి ప్రజలు ఆకర్షితులయ్యారు. మహారాష్ట్రలో వారికి ఆ హోదా లేదు. ఈ కారణాల వల్ల వాళ్లు తెలంగాణలోనే కొనసాగడానికి మొగ్గు చూపుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం.. రాష్ట్ర సరిహద్దులను మార్చే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది. తెలంగాణ కూడా ఇదే వాదన వినిపిస్తోంది. ఒక రాష్ట్ర రెవెన్యూ మంత్రి ప్రకటన చేయడం ద్వారా సరిహద్దులు మారవని పరోక్షంగా అంటోంది.

# భయపడేదే లేదు!



**తెలంగాణ:** బీజేపీలో బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య విభేదాలు ముదురుతున్నాయి. హుజురాబాద్‌లో ఓటమిపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఈటెల కౌంటర్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో కొందరు వ్యతిరేకంగా పనిచేయడం వల్లే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఈటెల, ఇకపై స్ట్రెయిట్ ఫైట్ ఉంటుందని, అవమానాలను ఎదుర్కొనే ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకున్న వారితో పోరాడలమేన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ బీజేపీలో బండి సంజయ్ వర్సెస్ ఈటెల వ్యవహారం రోజురోజుకు ముదురుతోంది. వైఎస్సార్, కేసీఆర్ లాంటోళ్లతోనే కొట్లాడానని.. తానెవ్వరికీ భయపడేదే లేదు అంటూ ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఈటెల ఇవాళ కౌంటర్ ఇచ్చారు.

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈరోజు తన నివాసంలో కార్యకర్తల తో మాట్లాడారు. హుజూరా బాద్ నియోజక వర్గంలో తనకు వ్యతిరేకంగా చాలా మంది పనిచేశారని, కేవలం ఇక్కడ మాత్రమే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో శామీర్‌పేటలోని ఈటెల ఇంటికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి ఈటెల మాట్లాడుతూ ఇక నుంచి స్ట్రయిట్ ఫైటే ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉందన్నారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు దాటి తాను ఈ స్థాయికి ఎదిగానని ఈటెల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ఆ రోజు కూడా తన విషయంలో అవమానించారని.. కానీ హుజూరాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారన్నారు. తన పక్షాన నిలిచిన కార్యకర్తలను కూడా తాను కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని, దక్షిణ భారతదేశం లో తన నియోజకవర్గానికి వచ్చి దేశ ప్రధాని నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఈటెల గుర్తు చేశారు. శత్రువుతో అయినా కొట్లాడొచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకునే వారితో పోరాడలేమం టూ బండిని ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీజేపీ అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటా రని తాను ఈ పార్టీలోకి వచ్చానని చెప్పారు. తాను తొక్కని ఇంటి గడప లేదని, తనకు తెలియని వారే లేరన్నారు. వీరుడు ఎక్కడా భయపడడని.. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని, ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అంటూ విమర్శించారు.

# పీపీఎఫ్ పథకంపై తగ్గుతున్న ఆసక్తి..

పెట్టుబడులు పెట్టి మంచి రిటర్న్స్ కావాలన్నా.. పన్ను తగ్గించుకోవాలన్నా ఇప్పటికీ గొప్ప పథకం అంటే పీపీఎఫ్ గురించి ప్రధానంగా చెప్పుకుంటారు. అయితే.. గత కొన్నేళ్లుగా చూస్తే ఈ పథకం పెద్దగా ఇన్వెస్టర్లను ఆకర్షించలేకపోతోంది. దీనికి కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా వడ్డీ రేట్లు క్రమంగా తగ్గుతూ వస్తుండటం సహా బ్యాంక్ డిపాజిట్ల కంటే కూడా తక్కువ స్థాయిలో ఉండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

మీరు ఎక్కడైనా పెట్టుబడులు పెడుతున్నారా? వార్షిక ప్రాతిపదికన మంచి రిటర్న్స్ వస్తున్నాయా? ఏటా రిటర్న్స్ తగ్గుతూ ఉన్న పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తారా.. వైదొలుగుతారా? చాలా మంది ఇంట్రెస్ట్ ఉండదనే చెబుతారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న చిన్న మొత్తాల పొదుపు పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పరిస్థితి సరిగ్గా అలానే ఉందని చెప్పొచ్చు. ఒకప్పుడు ఇందులో వడ్డీ రేట్లు రికార్డు స్థాయిలో ఉండగా.. ఇప్పుడు తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా స్థిరంగానే ఉంటూ వస్తోంది. పెరగట్లేదు. అందుకే ఆకర్షణ కోల్పోతుంది. తాజాగా 2025 జనవరి- మార్చి సమయానికి వడ్డీ రేట్లను ప్రకటించగా.. పీపీఎఫ్ ఇన్వెస్టర్లకు మరోసారి నిరాశే ఎదురైంది. వడ్డీ రేటు 7.10 శాతంగానే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

గత రెండు దశాబ్దాల్లో చూస్తే పీపీఎఫ్ వంటి ప్రభుత్వ పథకం సహా ఇతర బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో వడ్డీ రేట్లు తగ్గుతూ వచ్చాయి. అయితే ఇందులో పీపీఎఫ్ వడ్డీ రేటు మాత్రమే భారీగా దిగొచ్చిందని చెప్పొచ్చు. సరిగ్గా 2000వ సంవత్సరంలో ఇక్కడ వడ్డీ రేటు ఏకంగా 12 శాతంగా ఉండగా.. ఇప్పుడు అది దాదాపు 5 శాతం తగ్గడం.. కొన్నేళ్లుగా వరుసగా తగ్గుతూనే వస్తుండటం పెరుగుతుందన్న ఆశలు పెట్టుకుంటున్నా కేంద్రం పెంచకపోవడం ఇవన్నీ ఈ స్కీంపై ఆశలు తగ్గించేలా చేస్తోంది. 1999 ఏప్రిల్ 1 నుంచి 2000 జనవరి 14 మధ్య ఈ పథకంలో వడ్డీ రేటు ఏకంగా 12 శాతంగా ఉండేది. మరుసటి ఏడాది ఒక శాతం తగ్గి 11 శాతానికి చేరింది. అక్కడి నుంచి మరుసటి ఏడాది 9.5 శాతానికి దిగొచ్చింది. 2002-03 మధ్య 9 శాతంగా ఉండగా.. 2003 మార్చి 1 నుంచి 2011 నవంబర్ 30 వరకు 8 శాతం వడ్డీ కొనసాగింది. తర్వాత 2011-12లో 8.6 శాతానికి, 2012-13లో 8.8 శాతానికి పెరిగింది. 2013-2016 మధ్య 8.7 శాతానికి పడిపోయింది. ఇలా వరుస సంవత్సరాల్లో తగ్గుకుంటూ వచ్చి.. 2020 ఏప్రిల్ 1 నాటికి అది 7.10 శాతానికి చేరింది. మళ్లీ అప్పటి నుంచి నాలుగేళ్లు దాటినా అదే వడ్డీ రేటు ఉంది.

ఈ పథకంలో ఉన్న అతిపెద్ద బెనిఫిట్ ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్.

అంటే ఇక్కడ పెట్టుబడులపై, వడ్డీ ఆదాయంపై, మెచ్యూరిటీ రిటర్న్స్‌పై


ఎలాంటి పన్ను పడదు. అయితే ఇది పాత పన్ను విధానానికే వర్తిస్తుంది. కొత్త పన్ను విధానంలో ఈ బెనిఫిట్ లేదు. ఇది కూడా ఆకర్షణ తగ్గేందుకు ఒక కారణంగా తెలుస్తోంది.

పీపీఎఫ్ స్కీమ్ విషయానికి వస్తే.. ఇది స్మాల్ సేవింగ్స్ పథకం. ఇక్కడ ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. డిపాజిట్లను ఏక మొత్తంలో లేదా ఇన్‌స్టాల్‌మెంట్లలో చెల్లించొచ్చు. ఇక్కడ పెట్టుబడులపై లోన్లు కూడా తీసుకోవచ్చు. వరుసగా 15 సంవత్సరాలు ఇన్వెస్ట్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 కింద పాత పన్ను విధానంలో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు.

# ఆదాయంలో 30 శాతం కడితేనే సొంతిల్లు..

దేశంలో అందుబాటు ధరల ఇళ్లకు కేరాఫ్‌గా ఉండే హైదరాబాద్ ఇప్పుడు ఖరీదైపోయింది. సొంతింటి కల నెరవేర్చుకోవాలంటే అంత ఈజీ కాదనే చెప్పాలి. ఎందుకంటే ముంబై తర్వాత అత్యంత ఖరీదైన మార్కెట్‌గా హైదరాబాద్ రెండో స్థానానికి చేరుకుంది. వచ్చే ఆదాయంలో 30 శాతం ఈఎంఐ కట్టగలిగితేనే సొంతింటిని కొనే పరిస్థితులు ఉన్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ దాటి కాలనీలు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు అందుబాటు ధరల ఇళ్లకు హైదరాబాద్ చిరునామాగా ఉండగా.. క్రమంగా ఖరీదైన మార్కెట్‌గా మారింది. ఇప్పుడు దేశంలోనే అత్యంత ఖరీదైన రెండో మార్కెట్‌గా నిలిచింది. మొదటి స్థానంలో ముంబై ఉండగా.. ఆ తర్వాత మన హైదరాబాద్ నిలవడం గమనార్హం. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఇల్లు కొనుగోలు చేయాలంటే తమ ఆదాయంలో 30 శాతం హోమ్ లోన్ ఈఎంఐలకే చెల్లించాల్సి వస్తోందటా. ఈ మేరకు కుటుంబ ఆదాయం, ఇంటి రుణానికి చెల్లించే ఈఎంఐ నిష్పత్తి ఆధారంగా అఫర్డబులిటీ ఇండెక్స్ పేరుతో నైట్ ఫ్రాంక్ ఇండియా ఓ నివేదిక విడుదల చేసింది. హైదరాబాద్ సిటీలో కొన్ని నెలలుగా స్థిరాస్తి రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది. విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. ఇళ్లు, భూముల ధరలు పెరిగినంతగా ప్రజల ఆదాయాలు పెరగకపోవడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. దీంతో సొంతింటి కలను వాయిదా వేసుకుంటున్నారు. గత మూడేళ్లుగా చూసుకుంటే నగర ప్రజల స్థోమత సూచీ 30 శాతం వద్ద స్థిరంగా కొనసాగుతోంది. 2022 నుంచి



2024 వరకు ఏ మార్పు లేదని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. అంటే వచ్చే ఆదాయంలో 30 శాతం ఈఎంఐ చెల్లించేందుకు సిద్ధమయితేనే ఇల్లు కొనగలరు. ఇక ముంబైలో అయితే 50 శాతం మేర ఈఎంఐ కట్టగలిగితేనే ఇల్లు కొనే పరిస్థితులు ఉన్నాయి. దీంతో దేశంలోనే అత్యంత ఖరీదైన రెండో మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తోంది. కరోనా మహమ్మారి విజృంభణ అనంతరం వడ్డీ రేట్లు తక్కువగా ఉండడంతో స్థోమత సూచీ 28 శాతానికి వచ్చింది. దీంతో ఎక్కువ మంది సొంతింటి కలను నెరవేర్చుకు న్నారు. అయితే, ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగా ఉన్నాయి. ఈ వడ్డీ రేట్లు దిగివస్తేనే స్థోమత సూచీ మెరుగుపడుతుంది. 2010లో హోమ్ లోన్ వడ్డీ రేట్లు 10.38 శాతం వద్ద ఉన్నాయి. కరోనా సమయంలో వడ్డీ రేట్లు 6.5 టూ 7 శాతం వద్దకు తగ్గాయి. దీంతో సూచీ 28 శాతానికి మెరుగుపడిం ది. ఇప్పుడు గృహ రుణ వడ్డీ రేట్లు 9 శాతం వద్ద ఉన్నాయి. దీంతో సూచీ 30 శాతానికి పెరిగింది. 20 ఏళ్ల మెచ్యూరిటీ సమయంతో ఇంటి విలువలో 80 శాతం లోన్ పరిగణనలోకి తీసుకుంటి ఈ లెక్కలు వేశారు.

# 2 వేల నోట్లపై ఆర్బీఐ కీలక ప్రకటన..

2023 మే నెలలో రిజర్వ్ బ్యాంక్.. పెద్ద నోట్లు అంటే రూ. 2 వేల నోట్లను వ్యవస్థ నుంచి ఉపసంహరించు కుంటున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వీటిని జనం వెనక్కి ఇచ్చేస్తున్నారు. ఇప్పటికీ ఈ నోట్లను మాత్రం రద్దు చేయలేదన్న సంగతి తెలిసిందే. ఇంకా జనం దగ్గర ఈ నోట్లు ఉన్నాయని చెబుతోంది. పూర్తి వివరాలు చూద్దాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత కాలం కిందట రూ. 2 వేల నోట్లు ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. అంటే సర్క్యులేషన్ నుంచి వీటిని తొలగించే.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకొస్తోంది. 2023, మే 19న రూ. 2 వేల నోట్లను వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆరోజున సర్క్యులేషన్‌లో రూ. 3.56 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు ఉన్నాయి. ఇక అప్పటి నుంచి జనం రూ. 2 వేల నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ లేదా ఎక్స్ఛేంజ్ చేసుకోవడం చేశారు. తర్వాత.. ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రం ఇలా ఎక్స్ఛేంజీ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఇంకా జనం తమ దగ్గర ఉన్న ఈ పెద్ద నోట్లను మార్చుకుంటున్నారని చెప్పొచ్చు. తాజాగా ఇప్పుడు రూ. 2 వేల నోట్లపై ఆర్బీఐ మరోసారి ప్రకటన చేసింది. ఎప్పటికప్పుడు సర్క్యులేషన్లో ఉన్న ఈ నోట్ల విలువ ఎంత ఉంది.. ఎంత వెనక్కి వచ్చింది వంటి వివరాల్ని వెల్లడిస్తూనే ఉంది. ఇక 2023 మే నుంచి.. ఇప్పటివరకు 98.12 శాతం వెనక్కి వచ్చినట్లు ఆర్బీఐ తాజాగా బుధవారం రోజు ప్రకటన చేసింది. అయితే ఇంకా రూ. 6691 కోట్ల మేర విలువైన రూ. 2 వేల నోట్లు ప్రజల దగ్గరే ఉన్నట్లు తెలిపింది.

మే నెలలో ఉపసంహరణపై ప్రకటన చేసిన ఆర్బీఐ.. 2023, అక్టోబర్ 7 వరకు ఈ నోట్లను అన్ని బ్యాంక్ బ్రాంచుల్లో మార్చుకునేందుకు అవకాశం ఇచ్చింది. తర్వాత ఇప్పుడు మాత్రం 19 రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ సదుపాయం ఉంది. అంటే ఇక్కడ మాత్రమే ఎక్స్ఛేంజ్ లేదా డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లో ఆర్బీఐ కార్యాలయం ఉంది. ఇక్కడ రూ. 2 వేల నోట్లను మార్చుకోవచ్చు.

# మాట వినకపోతే మీకే నష్టం...



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మెగా 157 మూవీ నుంచి అనధికారిక వీడియోలు, ఫోటోలు లీక్ అవుతుండటంపై చిత్ర యూనిట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో లీక్ చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించాయి. సెట్‌లో అనుమతి లేకుండా చిత్రీకరణ చేయడం, షేర్ చేయడం మేధో సంపత్తి హక్కులకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ సినిమా పట్ల అభిమానులు, మీడియా అధికారిక సమాచారం కోసం మాత్రమే ఎదురు చూడాలని కోరారు. చిత్ర బృందం ఎంతో శ్రద్ధతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తోందని స్పష్టం చేశారు.

మెగాస్టార్ చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి చిరంజీవి సినిమాని అంతకుమించి తెరకెక్కించాలన్న పట్టుదలతో ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే లేడీ సూపర్‌స్టార్ నయనతారని ఆయనకు జోడీగా తీసుకొచ్చాడు. ఇందుకోసం ఆమెకు ఏకంగా రూ.18 కోట్ల రెమ్యునరేషన్ ఇస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ మూవీలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక అతిథి పాత్రలో కనపడనున్నారు. ఈ మూవీలో చిరంజీవి తన అసలు పేరైన శంకర్ వరప్రసాద్‌గా నటించనుండటం మరో విశేషం. 'మన శివ శంకర్ వరప్రసాద్ గారు' అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ చిత్రంలో చిరంజీవి డ్రిల్ మాస్టర్‌గా కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సినిమా కేరళ పరిసరాల్లో షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా ఈ షూటింగ్‌కి సంబంధించి వీడియోలు బయటకు రావడం కలకలం రేపింది. పూలతో అందంగా అలంకరించిన బోటులో చిరంజీవి, నయనతార కూర్చుని ప్రయాణిస్తు న్న సన్నివేశాల్ని చిత్రీకరిస్తుండగా దూరం నుంచి ఎవరో వాటిని ఫోన్లో రికార్డు చేశారు. ఈ దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మేకర్స్ షాకయ్యారు. ఇలాంటి లీకులకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ సంస్థలు ఓ లేఖను విడుదల చేశాయి.

' మెగా 157 ' సినిమా షూటింగ్ సెట్ నుంచి అనధికారికంగా వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నట్లు మేం గమనించాం. ఇది మేధో సంపత్తి హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. సెట్ నుంచి ఏదైనా కంటెంట్‌ను తగిన అనుమతి లేకుండా తీసుకోవడం, షేర్ చేయడం మానుకోవాలని అందరినీ అభ్యర్థిస్తున్నాం. ఇలాంటి చర్యలు క్రియేటివిటీకి అంతరాయం కలిగించడమే కాకుండా.. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కష్టపడి పనిచేస్తోన్న టీమ్ ప్రయత్నాలను తక్కువ చేస్తాయి. ఏ వ్యక్తిగానీ, ప్లాట్‌ఫామ్ గానీ మా మెటీరియల్‌ను షేర్ చేసినా, అప్‌లోడ్ చేసినా, సర్క్యులేట్ చేసినా.. కాపీ రైట్ ఉల్లంఘన, యాంటీ పైరసీ చట్టాల ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. 'మెగా 157' సినిమా మేమంతా ఎంతో శ్రద్ధగా, ప్రేమతో రూపొందిస్తోన్న ప్రాజెక్ట్. ఫ్యాన్స్, మీడియా ప్లాటఫామ్స్ అధికారికంగా మేం విడుదల చేసే సమాచారం కోసం వేచి ఉంటూ మాకు సహకరించాలని కోరుతు న్నాం. ఈ ప్రాజెక్ట్ మీద ఆసక్తిని, విశ్వసనీయతను కాపాడు కుందాం. అర్థం చేసుకునే మీ స్వభావానికి, నిరంతర సహకారానికి మేం హృదయపూర్వ కంగా కృతజ్ఞతలు తెలుపుతు న్నాము' అంటూ లేఖలో పేర్కొన్నారు. మేకర్స్ హెచ్చరి కలతో అయినా ఈ సినిమాపై వచ్చే లీకులు ఆగుతాయో లేదో వేచి చూడాలి.

# టికెట్ రేట్లు పెంపు..



పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' విడుదలకు సిద్ధంగా ఉంది. ఏపీలో టికెట్ ధరల పెంపుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.150 వరకు, మల్టీప్లెక్స్‌లలో రూ.200 వరకు పెంచుకోవచ్చు. తెలంగాణలో అనుమతి కోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా తెలంగాణ నేపథ్యం ఉన్న కథతో తెరకెక్కడంతో అక్కడ కూడా టికెట్ రేట్లు పెరిగే అవకాశం ఉంది.

రెండేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న సినిమా ' హరి హర వీరమల్లు '. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ హిస్టారికల్ యాక్షన్ మూవీ మరో ఐదు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులను క్రియేట్ చేస్తుందని సోషల్ మీడియాలో చర్చలు మొదలుపెట్టారు. ఇదంటుంచితే డిప్యూటీ సీఎం సినిమా టికెట్ రేట్ల విషయంలో ఏపీ ప్రభుత్వం తాజాగా ప్రత్యేక అనుమతులు ఇచ్చింది.'హరి హర వీరమల్లు' సినిమా ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని, జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం స్పెషల్ జీవో జారీ చేసింది. సినిమా రిలీజైన తర్వాత మొదటి రెండు వారాలపాటు ధరలు పెంచుకోడానికి అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత గవర్నమెంట్ ని కోరారు. కానీ మొదటి 10 రోజులు మాత్రమే రేట్లు పెంచడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 'హరి హర వీరమల్లు' సినిమా రిలీజయ్యే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై లోయర్ క్లాస్ కు రూ.100, అప్పర్ క్లాస్ కు రూ.150 పెంచుకునే వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో మాత్రం రూ.200 వరకు ధరలు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. 23వ తేదీన పెయిడ్ ప్రీమియర్స్ కి రూ.600 టికెట్ రేట్లు పెంచుతున్నారు. దీనికి జీఎస్టీ అదనంగా ఉంటుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా రిలీజైన 10 రోజుల తర్వాత సాధారణ టికెట్ ధరలతో సినిమా టికెట్లు విక్రయించాల్సి ఉంటుంది.

మరోవైపు తెలంగాణలో టికెట్ రేట్లు పెంచుకోడానికి పర్మిషన్ కోరుతూ 'హరి హర వీరమల్లు' నిర్మాత ఏఎం రత్నం ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశారు. ఇప్పటికైతే దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రంతో ముడిపడి ఉన్న ఫిక్షనల్ స్టోరీతో రూపొందిన సినిమా కావడంతో, టికెట్ రేట్స్ హైక్ కి పర్మిషన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. అదే జరిగితే నైజాంలో పవన్ కళ్యాణ్ సినిమాకి భారీ ఓపెనింగ్స్ రావడానికి ఛాన్స్ ఉంటుంది.

'హరిహర వీరమల్లు' చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఇది ఫిక్షనల్ కథతో రూపొందించిన హిస్టారికల్ మూవీ. ఇందులో పవన్ కళ్యాణ్ ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, బాబీ డియోల్ విలన్ పాత్రలో నటించారు. ఎం.ఎం.కీరవాణి సంగీతం సమకూర్చారు. ఇప్పటికే ఓవర్సీస్ లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చెయ్యగా.. 9 వేలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లుగా మేకర్స్ తెలిపారు. త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లోనూ బుకింగ్స్ ఓపెన్ చేయనున్నారు.



టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత తాజాగా లగ్జరీ పెర్ఫ్యూమ్ బిజినెస్‌కి శ్రీకారం చుట్టనుందట. కాన్సెప్ట్ డిజైన్ నుంచి బ్రాండింగ్ వరకు అన్నింటికీ ఆమె స్వయంగా పర్యవేక్షణ చేస్తోందట.సినిమాల్లో సంపాదించిన డబ్బును తెలివిగా పెట్టుబడిగా మార్చే తీరుతో సమంత ప్రశంసలు అందుకుంటోంది. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న సామెతను ఆమె నిజంగా అమలు చేస్తోంది అంటున్నారు నెటిజన్లు. స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల తన సినిమాలతో కంటే డేటింగ్ వార్తలతోనే ట్రెండింగ్‌లో ఉంటోంది. ఇండస్ట్రీకి వచ్చి పదిహేనేళ్లయినా ఇప్పటికీ ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. తెలుగు, తమిళ భాషల్లో ఎన్ని చిత్రాలతో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన సమంత అక్కినేని నాగచైతన్యతో వివాహ బంధంలోకి అడుగుపెట్టి కొన్నాళ్లకే విడాకులు తీసుకుంది. ఆ తర్వాత నాగచైతన్య మరో హీరోయిన్ శోభితను పెళ్లి చేసుకుని హాయిగా కాపురం చేసుకుంటుంటే.. సమంత మాత్రం ఇంకా సింగిల్‌గా ఉంది. అయితే బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు తరుచూ వార్తలొస్తున్నాయి. దానికి తగినట్లుగానే కలిసి విమానంలో ప్రయాణించడం, ఈవెంట్లకు హాజరుకావడం వంటి చర్యలతో ఈ జంట తమ మధ్య రిలేషన్‌పై హింట్స్ ఇస్తూనే ఉంది. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరూ తమ రిలేషన్‌ని బయటపెట్టడం లేదు.

ప్రస్తుతం తనకు నటిగా అవకాశాలు తగ్గిపోవడంతో నిర్మాతగా మారి సినిమాలు చేస్తోంది సమంత. ట్రాలాలా

# మరో కొత్త బిజినెస్..

మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ఏర్పాటు చేసి ఇటీవలే 'శుభం' అనే సినిమాని తెరకెక్కించడంతో పాటు అందులో చిన్న పాత్రలో మెరిసింది. చాలా తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సమంతకు బాగానే లాభాలు తెచ్చిపెట్టిందని ఫిల్మ్ నగర్ టాక్. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమాలో నటించడంతో పాటు తానే నిర్మిస్తోంది. అలాగే బాలీవుడ్‌లో 'రక్త బ్రహ్మాండ' అనే వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది. తాజాగా సమంత కొత్త వ్యాపారం మొదలుపెట్టిందట. అదే లగ్జరీ పెర్ఫ్యూమ్ బిజినెస్. దీనికి సంబంధించి కాన్సెప్ట్ నుంచి బ్రాండింగ్ వరకు అన్నీ తానే దగ్గరుండి చూసుకుంటోందట. ప్రొడక్ట్ రెడీ అయ్యాక తానే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి మార్కెటింగ్ చేయాలనుకుంటోందట. మొత్తానికి సినిమాల ద్వారా సంపాదించిన సొమ్మును వృథా చేయకుండా బిజినెస్‌లో పెట్టడం అనేది మంచి విషయంగానే చెప్పాలి. ఇప్పటికే టాలీవుడ్‌కి చెందిన హీరో హీరోయిన్లు ఎంతోమంది అనేక రకాలైన బిజినెస్‌లు చేస్తున్న సంగతి తెలిసిందే.

సమంతకి ఇంతకుముందే అనేక వ్యాపారానాలున్నాయి. ఫ్యాషన్‌పై ఎంతో ఆసక్తి చూపించే ఆమె 'సాకీ' అనే డిజైనర్ దుస్తుల వ్యాపారం నిర్వహిస్తోంది. అలాగే ఏకమ్ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ పేరుతో పిల్లల కోసం ప్లే స్కూల్ కూడా నడుపుతుంది. మరోవైపు ఓ సూపర్ ఫుడ్ సంస్థలో భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇలా తన వ్యాపారాలతో ఏడాదికి 3 మిలియన్ డాలర్లకు పైగానే ఆర్జిస్తున్నట్లు సమాచారం. సామాజిక బాధ్యతగా తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అభాగ్యుల కోసం ఖర్చు చేస్తోంది. 'ప్రత్యూష సపోర్ట్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పుట్టుకతోనే గుండె జబ్బులు ఉండే పిల్లలకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తోంది.

# టైటిల్ మార్చేసిన దేవరకొండ..

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వస్తున్న 'కింగ్డమ్' మూవీ జులై 31న విడుదల కానుంది. కానీ హిందీలో టైటిల్ సమస్య రావడంతో పేరు మార్చారు. గత సినిమాల ఫలితాలు నిరాశపరచడంతో ఈ సినిమాపై విజయ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. అనిరుధ్ సంగీతం, టీజర్లకు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ సినిమాతో విజయ్ హిట్ కొడతాడో లేదో చూడాలి.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ సినిమా.. జులై 31న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. తెలుగుతో పాటుగా హిందీ తమిళం కన్నడ మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరో పది రోజుల్లో గ్రాండ్ గా రిలీజ్ అవుతుండగా.. ఇప్పుడు హిందీలో ఈ మూవీ టైటిల్ ఛేంజ్ చెయ్యాల్సి వచ్చింది.


'కింగ్డమ్' సినిమాని అన్ని భాషల్లోనూ ఒకే టైటిల్ తో రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేశారు. ఇప్పటి వరకూ బయటకు వచ్చిన ప్రతీ ప్రమోషనల్ కంటెంట్ లో ఐదు భాషల్లో టైటిల్ ను ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే హిందీలో ఈ చిత్రానికి సమస్య వచ్చి పడింది. ఆ టైటిల్ ను బాలీవుడ్ ఫిలిం మేకర్ ఇదివరకే రిజిస్టర్ చేయించుకోవడంతో, విజయ్ దేవరకొండ సినిమాకి వేరే పేరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో హిందీ వెర్షన్ కు 'సామ్రాజ్య' అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లుగా అధికారికంగా ప్రకటించారు.

'కింగ్డమ్' సినిమాని హిందీలో ఆదిత్య భాటియా, అతుల్ రజనీ సమర్పిస్తున్నారు. నార్త్ సర్క్యూట్స్‌లో ఫిలిమ్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. విజయ్ దేవరకొండ సినిమా హిందీలో విడుదల కాదంటూ ఇటీవల కొన్ని రూమర్స్ చక్కర్లు కొట్టాయి. దీనిపై నిర్మాత నాగ వంశీ స్పందిస్తూ.. "కింగ్డమ్ అనే టైటిల్ పై హిందీలో కాంట్రవర్సీ నడుస్తోంది. విశాల్ భరద్వాజ్ ఆల్రెడీ ఆ టైటిల్ ను రిజిస్టర్ చేయించుకు న్నారు. అందుకే మేం 'సామ్రాజ్య' లాంటి ఆల్టర్నేట్ టైటిల్ ఆలోచిస్తున్నాం" అని తెలి పారు. ఫైనల్ గా 'సామ్రాజ్య' అనే టైటిల్ నే ఖరారు చేశారు.

గత కొంతకాలంగా విజయ్ దేవరకొండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో, 'కింగ్డమ్'పై బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. 'లైగర్' మూవీ తర్వాత నార్త్ లోనూ విజయ్ పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఇప్పుడు 'సామ్రాజ్య' సినిమాతో హిట్టు కొట్టి తన స్టామినా ఏంటో చూపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన సినిమా కావడం, అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందించడంతో హిందీ జనాల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. 'కింగ్డమ్' సినిమాలో విజయ్ దేవరకొండ సరికొత్త అవతార్ లో, రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుండగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా రౌడీ బాయ్ కి స్ట్రాంగ్ కంబ్యాక్ అవుతుందని అభిమాను లు భావిస్తున్నారు. నిర్మాత నాగవంశీ ఎక్కడికి వెళ్లినా ఈ సినిమా గురించి ఓ రేంజ్ లో చెబుతున్నారు. మరి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రిజల్ట్ వస్తుందో వేచి చూడాలి.



# సెట్స్‌లో షారుక్‌కు గాయాలు..



షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమా షూటింగ్ లో గాయపడ్డారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక యాక్షన్ సీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయాలయ్యాయని సమాచారం. ప్రస్తుతం ఆయన అమెరికాలో చికిత్స తీసుకుంటున్నారని, వైద్యులు నెలరోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో షూటింగ్ వాయిదా పడిందని తెలుస్తోంది. ఇండియన్ సినిమాలో మోస్ట్ హార్డ్ వర్కింగ్ యాక్టర్స్ లో షారుక్ ఖాన్ ఒకరు. ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కింగ్ ఖాన్.. తన సినిమాలతో గత మూడు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. 60 ఏళ్ల వయసులోనూ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. సినీ ప్రియులను ఆకట్టుకోడానికి యంగ్ హీరోలకు పోటీగా రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ బాద్ షా తన అప్ కమింగ్ సినిమా కోసం ఓ ఇంటెన్స్ యాక్షన్ సీన్ షూటింగ్ చేస్తుండగా, ప్రమాదం జరిగి గాయాలపాలైనట్లుగా వార్తలు వస్తున్నాయి.

షారుక్ ఖాన్ ప్రస్తుతం 'కింగ్' అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఈ యాక్షన్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా సెట్స్ లోనే షారుక్ గాయపడినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ముంబైలోని గోల్డెన్ టొబాకో స్టూడియోలో ఓ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేయగా.. షారుక్ డూప్ లేకుండా ఆ స్టంట్ చేశారట. ఈ సందర్భంగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరగడంతో, అత్యవసర చికిత్స కోసం షారుక్ తన టీంతో కలిసి అమెరికా వెళ్లినట్లు ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని చిత్ర వర్గాలు తెలిపాయి. వైద్యులు ఒక నెల రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దీంతో 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు.

# మోహన్ లాల్ మరో కొత్త సినిమా..



ఏడాది పొడవునా సినిమా షూటింగులతో బిజీగా ఉండే సీనియర్ హీరోలలో మోహన్‌లాల్ ముందు వరుసలో ఉంటారు. 65 ఏళ్ల వయసులోనూ ఫుల్ జోష్ లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలను లైన్లో పెట్టిన కంప్లీట్ యాక్టర్.. ఈ ఏడాదిలో ఇప్పటికే 'ఎల్ 2: ఎంపురాన్', 'తుడరమ్', 'కన్నప్ప' (స్పెషల్ క్యామియో) వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ క్రమంలో 'హృదయపూర్వం' అనే మరో సినిమాని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, సంగీత్ ప్రతాప్, సంగీత ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా 'తాజాగా మూవీ టీజర్ ను రిలీజ్ చేశారు. మలయాళ సినీ ఇండస్ట్రీలో ఫహద్ ఫాజిల్ ఒక్కడే గొప్ప నటుడనే విధంగా ఓ యువకుడు నేరుగా మోహన్ లాల్ తో చెప్పే సన్నివేశంతో ప్రారంభమైన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది.

# సాయం చేసుంటే బ్రతికేవారు

ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ కిడ్నీ సంబంధిత సమస్యలతో కన్నుమూశారు. రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ చేయించుకుంటూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స పొందలేకపోయారు. వైద్య ఖర్చుల కోసం రూ. 60 లక్షలు అవసరమని, సహాయం కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని ఆయన కుమార్తె స్రవంతి తెలిపారు. విశ్వక్ సేన్ తదితరులు తమకు తోచిన సాయం చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. మంచు విష్ణుకి కాల్ చేసినా రెస్పాన్స్ లేదు.. 60 లక్షలు సహాయం చేసుంటే నాన్న బ్రతికేవారు: ఫిష్ వెంకట్ కూతురునటుడు ఫిష్ వెంకట్ మరణ వార్త టాలీవుడ్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, శు క్రవారం కన్నుమూశారు. వెంకట్ రెండు కిడ్నీలు పాడవడంతో కొన్నాళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇటీవల ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా, పరిస్థితి విషమించ డంతో చికిత్స పొందుతూ మరణించారు. ఫిష్ వెంకట్ కు కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు సూచించినప్పటికీ దాత దొరకకపోవడం, ఆర్థిక పరిస్థితులు ఆయన మరణానికి కారణమ య్యాయి. వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేమని ఉన్నామని, దాతలు ఎవరైనా సహాయం చేసి ఆదుకోవాలని వెంకట్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఇదే విషయం మీద తాజాగా ఆయన కుమార్తె మాట్లాడుతూ.. "వైద్యానికి 50-60 లక్షలు అవుతుందని డాక్టర్లు చెప్పారు. చాలామందికి ట్రై చేశాం కానీ, ఎలాంటి స్పందన లేదు. మంచు విష్ణుకి కాల్ చేసినా, అక్కడి నుంచి రెస్పాన్స్ లేదు. ఎవరికి కాల్ చేసినా బయట దేశాల్లో ఉన్నారని చెప్పేవారు" అని అన్నారు.ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని హీరో ప్రభాస్ రూ. 50 లక్షలు ఆర్థిక సాయం చేశారని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ప్రభాస్ నుంచి తమకు ఎటువంటి హెల్ప్ జరగలేదని కుటుంబ సభ్యులు క్లారిటీ ఇచ్చారు. ఫేక్ న్యూస్ వచ్చిన తర్వాత కూడా సాయం కోసం ప్రభాస్ టీంకి కాల్ చేసినట్లుగా స్రవంతి తెలిపారు. అయితే ఈ విషయం ప్రభాస్‌కు తెలియకపోయి ఉండొచ్చని ఫిష్ వెంకట్ కూతురు అన్నారు. పెద్ద హాస్పిటల్ కి తీసుకెళ్లి కిడ్నీ మార్పిడి చేయించాలని అనుకు న్నామని, కానీ అన్ని డబ్బులు తమ దగ్గర లేవని స్రవంతి చెప్పారు. హీరో విశ్వక్ సేన్ తో సహా పలువురు తమవంతు సాయం చేశారని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయడానికి తన కొడుకు ఎప్పుడూ ముందుండేవారని, ఫిష్ వెంకట్ తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,